RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 159 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 5, అక్టోబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు

## దసరా శుభాకాంక్షలు

నేడు విజయదశమి సందర్భంగా పత్రాకా కార్యాలయానికి సెలవు. కావున రేపు (గురువారం) సంచిక వెలువడదు. పునర్దర్శనం శుక్రవారం

- ఎడిటర్



త్వరలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో

# రిజర్వేషన్లు కల్పిస్తాం

- గుజ్జర్లు, బకర్వాల్,పహారీ సామాజిక వర్గానికి ఎస్టీ హోదా
- ఆర్టికల్ 370 రద్దుతో అణగారిన వర్గాలకు రిజర్వేషన్ ప్రయోజనాలు
- కాశ్మీర్ పర్యటనలో హోంమంత్రి అమిత్ షా ప్రకటన



శ్రీనగర్,అక్టోబరు 4(ప్రజామంటలు): జమ్ముకశ్మీర్‌లో పర్యటిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా రిజర్వేషన్లపై కీలక ప్రకటన చేశారు. గుజ్జర్లు, బకర్వాల్‌లతో పాటు పహారీ సామాజిక వర్గానికి ఎస్టీ హోదా కల్పించి త్వరలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో

- మిగతా 2లో

# జమ్ము కాశ్మీర్‌లో దారుణం

- జైళ్లశాఖ డిజిని హత్యచేసిన పనిమనిషి
- ఉగ్రసంస్థ ఘాతుకంగా అనుమానిస్తున్న పోలీసులు
- అమిత్ షా పర్యటనకు ముందు దుశ్చర్య
- దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీస్ యంత్రాంగం



శ్రీనగర్,అక్టోబర్4(ప్రజామంటలు): జమ్ముకశ్మీర్ జైళ్ల శాఖ డైరక్టర్ జనరల్ హత్యకు గురయ్యారు. ఈ ఘటన జరిగినప్పటి నుంచి కనిపించకుండా పోయిన పని మనిషిపై పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అతడి కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. అయితే.. ఇదంతా తమ పనేనని ఓ ఉగ్రసంస్థ ప్రకటించుకోవడం చర్చనీయాంశమైంది. అయితే ఇది ఉగ్రవాదుల ఘాతుకచర్యగా అనుమానిస్తున్నారు. జైళ్ల శాఖ డైరక్టర్ జనరల్ హేమంత్ కుమార్ లోహియా(57) దారుణ హత్యకు గురయ్యారు. సోమవారం రాత్రి డీజీని జమ్ము శివారు ప్రాంతమైన ఉదయ్‌వాలాలోని ఆయన ఇంట్లోనే ఎవరో గొంతు కోసి, హత్య చేశారు. ఆ గదిలోనే డీజీ మృతదేహాన్ని దహనం చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటన

- మిగతా 2లో

ఉచిత తాయిలాలకు

# చెక్

- ఉచిత హామీలపై రాజకీయపార్టీలకు ఇసి షాక్
- ఆర్థికంగా సాధ్యాసాధ్యాలపై వివరాలు సమర్పించాలి
- రాజకీయపార్టీలకు లేఖలు రాసిన కేంద్ర ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,అక్టోబరు 4(ప్రజామంటలు): రాజకీయ పార్టీల ఉచితాలపై కేంద్ర ఎన్నికల సంఘం.. రాజకీయ పార్టీలకు లేఖ రాసింది. పార్టీలు ఇచ్చే ఉచిత తాయిలాలకు అయ్యే ఖర్చు, దాని అమలు సాధ్యాసాధ్యాలపై ఓటర్లకు ప్రామాణికమైన సమాచారాన్ని అందించాలని ఆదేశించింది. ఉచిత హామీలపై సరైన సమాచారం ఇవ్వకపోతే.. ఆర్థిక సుస్థిరతపై ప్రభావం పడుతుందని పేర్కొంది. రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారంలో ఉచిత హామీలు సర్వసాధారణంగా మారిన వేళ.. కేంద్ర ఎన్నికల సంఘం కీలక సూచనలు చేసింది. పార్టీలు ఇచ్చే ఉచిత తాయిలాలకు అయ్యే ఖర్చు, దాని అమలు సాధ్యాసాధ్యాలపై ఓటర్లకు ప్రామాణికమైన సమాచారాన్ని అందించాలని ఆదేశించింది. ఈ




మేరకు దేశంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు ఈసీ లేఖ రాసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీల జాబితా, వాటిని ఎలా నెరవేరుస్తారు, అందుకు ఉన్న ఆర్థిక వనరులు ఏంటో పార్టీలు స్పష్టంగా ఓటర్లకు తెలియజేయాలని లేఖలో ఈసీ సూచించింది. మేనిఫెస్టోలో

- మిగతా 2లో



అవార్డులు సాధిస్తున్న గ్రామాలు, పట్టణాలకు

# రూ.2 కోట్ల ప్రోత్సాహకాలు

- స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించిన 19 మున్సిపాలిటీలకు అండ
- రూ. 2 కోట్ల చొప్పన నిధులు ఇవ్వనున్నట్లు మంత్రి కెటిఆర్ ప్రకటన
- అవార్డులు ఇస్తూ పాలన బాగోలేదంటూ బిజెపి విమర్శలపై మండిపాటు

హైదరాబాద్,అక్టోబరు4(ప్రజామంటలు): అద్భుతంగా పురోగతి సాధిస్తున్న గ్రామాలు, పట్టణాలను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉన్నదని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించిన 19 మున్సిపాలిటీలకు రూ. 2 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ నిధులను ప్రత్యేకంగా పారిశుధ్యం కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు- 2022 సాధించిన మున్సిపాలిటీల ప్రజా ప్రతినిధులు, కమిషనర్ల అభినందన కార్యక్రమంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బడంగ్‌పేట్,

- మిగతా 2లో

## టిఆర్ఎస్ టు బిఆర్ఎస్

# నవశకానికి

కెసిఆర్ జాతీయ రాజకీయాలకు నేడే ముహూర్తం

# చంద్రోదయం

- తెలంగాణ భవన్ వేదికగా కొత్త జాతీయ పార్టీకి అంకురార్పణ
- జాతీయపార్టీ బిఆర్ఎస్‌గా మారనున్న టిఆర్ఎస్
- హాజరవుతున్న కర్నాటక మాజీ సిఎం కుమారస్వామి
- కెసిఆర్ పార్టీపై ఏపిలోనూ పలవురు నేతల ఆసక్తి



హైదరాబాద్,అక్టోబరు 4(ప్రజామంటలు): తెలంగాణ రాజకీయాల్లో దసరా రోజు కీలకపరిణామం చోటు చేసుకోబుతన్నది. ఉద్యమ పార్టీగా, రెండు పర్యాయాలు వరుసగా తెలంగాణలో అధికారంలో కొనసాగు తున్న పార్టీ ఇక దేశ రాజకీయాల్లోనూ వేళ్లూనాలని చూస్తోంది. ముఖ్యమంత్రి కేసీఆర్ విజయదశమినాడు.. బుధవారం జాతీయ పార్టీ పెట్టబోతున్నారు. ఈ మేరకు ఇప్పటికే పార్టీ శ్రేణులకు సమాచారం ఇచ్చారు. ఉదయం పదకొండు గంటలకు తెలంగాణ భవన్‌లో సమావేం కాబోతున్నారు. ఈ కార్యక్రమానికి కర్నాటక మాజీ సిఎం కుమారాస్వామి హాజరవుతున్నట్లు సమాచారం. నేతలకు దసరా పండగ ఇదే కానుంది. దీనికితోడు నగరవ్యాప్తంగా పెద్ద ఎత్తున సంబరాలు చేస్తామని మంత్రి శ్రీనివాసయాదవ్ ప్రకటించారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర సమితి టీఆర్ఎస్ పేరును భారత రాష్ట్ర సమితి బీఆర్ఎస్‌గా మార్చుతూ తెలంగాణ భవన్‌లో జరిగే సమావేశంలో తీర్మానిస్తారు. మునుగోడు ఉప ఎన్నిక షెడ్యూలు విడుదలైనా.. దసరా రోజున సర్వసభ్య సమావేశం యథావిధిగా ఉంటుందని కేసీఆర్ తన పార్టీ నేతలకు స్పష్టం చేశారు. ఈ భేటీలోనే పార్టీ పేరు మార్పుపై తీర్మానం చేస్తారు.మర్నాడు దానిని ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పిస్తారు. ఎన్నికల సంఘం దీనిని ఆమోదించడానికి కొంత సమయం పట్టవచ్చని అంచనా వేస్తున్నారు. జాతీయ పార్టీ ఏర్పాటు చేసినా వచ్చే నెలలో జరిగే మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ తరఫునే అభ్యర్థి బరిలో ఉంటారని తెలుస్తోంది. ఎందుకంటే పార్టీ పేరు మార్పు ప్రక్రియ నామినేషన్ల నాటికి పూర్తికాదని, కనీసం నెల రోజులు పట్టవచ్చని.. అందుకే టీఆర్ఎస్ అభ్యర్థినే పోటీకి దించుతామని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా.. కేసీఆర్

- మిగతా 2లో

## మునుగోడు అభ్యర్థిపై కెసిఆర్ చర్చ

నేడు ప్రకటించనున్న టిఆర్ఎస్



హైదరాబాద్,అక్టోబరు 4(ప్రజామంటలు): మునుగోడు ఉపఎన్నికపై సీఎం కేసీఆర్ జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి, కేటీఆర్, హరీష్ రావుతో కలిసి అభ్యర్థి ఎంపికపై చర్చించిట్లు తెలుస్తోంది. బుధవారం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉంది. నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితి, ఇప్పటికే వచ్చిన సర్వేలపై కూడా మంత్రులతో కేసీఆర్ చర్చించారు. అటు ప్రచార బాధ్యతలను

- మిగతా 2లో

## సరిహద్దుల్లో పాక్ డ్రోన్లు


కాల్పులు జరిపిన భద్రాతా బలగాలు



చండీగడ్,అక్టోబర్4(ప్రజామంటలు): పాకిస్థాన్ అంతర్జాతీయ సరిహద్దు సమీపంలో సోమవారం రాత్రి ఎగురుతున్న పాక్ డ్రోన్లపై సరిహద్దు భద్రతా దళం ఐదు రౌండ్ల కాల్పులు జరిపింది. పంజాబ్ రాష్ట్రంలోని గురుదాస్ పూర్ సెక్టారులోని అంతర్జాతీయ సరిహద్దు కంచెకు కేవలం 100 మీటర్ల దూరంలో పాక్ డ్రోన్లు ఎగురుతుండగా

- మిగతా 2లో

## ప్రజానాడి




# ఎమ్మెల్యే ఎస్సీ అయితే అవినీతిని ప్రశ్నించవద్దా?

- క్రాంతి కిరణ్ భూ కబ్జాలపై అడిగితే కేసు పెడతారా
- కేసులకు జడిసేది లేదంటూ మండిపడ్డ వైఎస్ షర్మిల



మెదక్,అక్టోబరు 4(ప్రజామంటలు): అవినీతి చేసిన ఎమ్మెల్యే ఎస్సీ అయితే ప్రశ్నించకూడదా అని వైఎస్ షర్మిల అన్నారు. అవినీతి ఎవరు చేసినా ప్రశ్నించాల్సిందేనని అన్నారు. సంగారెడ్డిలో షర్మిల పాదయాత్ర సందర్భంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని ఎస్టీ,ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన వైఎస్ షర్మిల మాట్లాడుతూ ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అవినీతి గురించి మాట్లాడింది వాస్తవమేనన్నారు. ఆ ఎమ్మెల్యే, ఆయన తమ్ముళ్లు కలిసి భూకబ్జాలు చేస్తున్నారని, అవినీతి పరులు అని మాట్లాడానన్నారు. ఎమ్మెల్యే తండ్రి స్వయంగా చెప్పిన మాటలనే ప్రస్తావించానని అన్నారు. దళిత ఎమ్మెల్యే అన్యాయం చేస్తే మాట్లాడకూడదని.. రాజ్యాంగంలో రాసి ఉందా? అని ప్రశ్నించారు. అవినీతి చేస్తే తప్పు లేదు

- మిగతా 2లో



## మునుగోడులో త్రిముఖ పోటీ

- టిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపిల ప్రచారం ఉధృతం
- ప్రచారంలో దూసుకుపోయేలా టిఆరెస్ ప్లాన్
- విజేతను నవంబర్ 3న తేల్చనున్న ఓటర్లు

సూర్యాపేట,అక్టోబర్4(ప్రజామంటలు): మునుగోడు ఉప ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారడంతో అన్నిపార్టీలు హోరాహోరీగా ప్రచారం చేపట్టాయి. షెడ్యూల్ విడుదల కావడంతో అన్నిపార్టీలు ప్రచారంలో దూఉకు పోతున్నాయి. గెలుపు తమదంటే తమదన్న ధీమాలో ఉన్నాయి. మరోవైపు రాష్ట్రంలో బలం పుంజుకున్న బీజేపీ ఇక్కడ గెలవడం ద్వారా తెలంగాణలో సత్తా చాటాలని చూస్తోంది. ఉప ఎన్నికలో ప్రధాన పార్టీలన్నీ అభివృద్ధిని ప్రధాన ఎజెండాగా ఎంచుకున్నాయి.

- మిగతా 2లో

# వాహనదారుల్లో కనిపిస్తున్న మార్పు

- జరిమానాలకు జంకడంతో ఉల్లంఘనలకు చెక్

హైదరాబాద్,అక్టోబర్4(ప్రజామంటలు): భారీ జరిమానాల హెచ్చరికలతో వాహనదారుల్లో మార్పుకనిపిస్తోంది. కేసుల సంఖ్య గణనీయంగా తగ్గడం పోలీసులు కూడా ఊపిరి పీల్చుకుంటున్నారు. జరిమానాలు కట్టాల్సి వస్తుందన్న భయాలతో వాహనదారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వాహనదారుల్లో పెరిగిన అవగాహనతో

- మిగతా 2లో



### అవార్డులు సాధిస్తున్న గ్రామాలు, పట్టణాలకు

# రూ.2 కోట్ల ప్రోత్సాహకాలు

(మొదటి పేజీ తరువాయి)
కోరుట్ల, సిరిసిల్ల, తుర్కయాంజాల్, గజ్వేల్, వేములవాడ, ఘట్‌కేసర్, కొంపల్లి, హుస్నాబాద్, ఆదిభట్ల, కొత్తపల్లి, చండూర్, నేరేడుచర్ల, చిట్యాల, భూత్‌పూర్, అలంపూర్, పీర్జాదిగూడ, కోరుట్లకు నిధులు మంజూరు చేయనున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు సాధించిన వారికి అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలన్నారు. దేశంలోనే అత్యధికంగా అవార్డులు సాధించి రెండవ స్థానంలో తెలంగాణ నిలిచిందన్నారు. ఈ అవార్డులు సాధించేందుకు కిందిస్థాయిలో ఉన్న పారిశుద్ధ్య కార్మికురాలి నుంచి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి దాక అందరూ కలిసి ఒకే రకమైన ఆలోచన విధానంతో పనిచేయడం వల్లనే సాధ్యమైనది. జాతీయస్థాయిలో ఇంత గొప్ప గుర్తింపు లభించిందని ప్రశంసించారు. 20ఉత్తమ గ్రామాల్లో 19 తెలంగాణలోనే ఉన్నాయని కేంద్రం చెబుతున్నదని కేటీఆర్ పేర్కొన్నారు. పట్టణాలకు అవార్డులు ప్రకటిస్తే దేశంలో రెండో స్థానంలో తెలంగాణలో నిలిచింది. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోకెల్లా అత్యుత్తమమైన రాష్ట్రం తెలంగాణ అని కేంద్రమే చెబుతుంది. కానీ ఇక్కడ పరిపాలన సరిగా లేదని అబద్దాలను చెబుతుంది కూడా కేంద్రంలోని నాయకులే. అయితే ఇలాంటి అర్థరహిత విమర్శలను పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు.



ఒకవైపు అవార్డులు, రివార్డులతో పాటు ప్రజల ప్రశంసలు వస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల విధులను నిర్ణయించడం, నిధులు మంజూరు చేయడం వల్లనే ఇంత ప్రగతి సాధ్యమైందని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో, మునిసిపాలిటీలో నర్సరీ ఉన్న ఏకైక రాష్ట్రము తెలంగాణ అని గర్వంగా చెప్పవచ్చు. ఈ రోజు తెలంగాణలోని పట్టణాలు, గ్రామాలు గొప్పగా మారాయి. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ వల్ల ఎంతో మంది అద్భుతమైన మహిళా నాయకులు పురపాలికలకు నాయకత్వం వహిస్తున్నారని గుర్తు చేశారు. అవార్డులు సాధించిన ఈ 19 పురపాలికలకు చెందిన చైర్పర్సన్లను, కమిషనర్లను, అడిషనల్ కలెక్టర్లను స్టడీ టూర్‌కు పంపించి, మరిన్ని ఉత్తమ పద్ధతులపైన అధ్యయనం చేసేందుకు అవకాశం కల్పిస్తాం. ఇందులోంచి పదిమందిని ఎంపిక చేసి జపాన్, సింగపూర్ కు అధ్యయనానికి పంపిస్తామని కేటీఆర్ తెలిపారు. పట్టణాలను ప్రజలు మాది అని భావించినప్పుడే అవి అద్భుతంగా అభివృద్ధి సాధిస్తాయి. ఆ దిశగా ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించే కార్యక్రమాలను చేపట్టాలని కేటీఆర్ సూచించారు.

# ఉచిత తాయిలాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)
ఇచ్చిన అంశాలపైనా వివరణ కోరింది. ఉచిత హామీల అమలుపై తగినంత స్పష్టత లేకపోతే అది ఆర్థిక సుస్థిరతను దెబ్బతీసే ప్రమాదాన్ని కొట్టిపారేయాలేమని ఈసీ అభిప్రాయపడింది. ఉచిత హామీలకు సంబంధించి అనుసరించాల్సిన ఒక ఉమ్మడి ఫార్మాట్‌ను ఈసీ.. పార్టీలకు పంపింది. అలాగే 2015 ఎన్నికల ప్రణాళికల్లో చేసిన వాగ్దానాలు, వాటిని నెరవేర్చిన వివరాలు అందించాలని ఈసీ కోరింది. వాటిపై ఈనెల 19 లోపు సమాధానం ఇవ్వాలని రాజకీయ పార్టీలను ఆదేశించింది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని బలోపేతం చేయడానికి.. రాజకీయ పార్టీల సహకారం ఎంతో అవసరమని ఈసీ ఈ సందర్భంగా అభిప్రాయపడింది. ఇకపోతే రాజకీయ పార్టీలు ఎన్నికల సమయంలో పాటించవలసిన ఎన్నికల ప్రవర్తనా నియమావళి లో మార్పులు తేవాలని కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్ణయించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై అభిప్రాయాలను తెలియజేయాలని రాజకీయ పార్టీలను కోరింది. ఎన్నికల ప్రణాళికలలో పార్టీలు చేస్తున్న వాగ్దానాలు, వాటి కోసం అయ్యే ఖర్చు విషయంలో సందిగ్ధత, అస్పష్టతలను తొలగించేందుకు ఈ చొరవ తీసుకుంది. ఎన్నికల ప్రణాళికల్లో చేసే వాగ్దానాలు పారదర్శకంగా, ప్రజలకు అన్ని విషయాలు తెలిసే విధంగా ఉండేలా చూడాలన్న లక్ష్యంతో ఎన్నికల ప్రవర్తన నియమావళి మార్గదర్శకాలను సవరించాలని ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. దీని కోసం ఓ స్టాండర్డయిజ్డ్ ప్రొఫార్మాను జత చేయాలని ప్రతిపాదించింది. గుర్తింపు పొందిన అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు మంగళవారం ఈ మేరకు ఓ లేఖ రాసింది. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ప్రకటనలో, ఎన్నికల ప్రణాళికలలో చేసే వాగ్దానాల హేతుబద్ధత, వాటిని అమలు చేయడం కోసం నిధులు అందుబాటులో ఉండటం గురించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు వివరణ ఇవ్వాలని ప్రస్తుత ఎన్నికల ప్రవర్తన నియమావళి మార్గదర్శకాలు చెప్తున్నప్పటికీ, పార్టీలు, అభ్యర్థులు చేసే ప్రకటనలు యథాలాపంగా, మామూలుగా, సందిగ్ధతతో ఉంటున్నట్లు గమనించినట్లు తెలిపింది. ఎన్నికల్లో అన్ని విషయాలు తెలుసుకుని, దాని ఆధారంగా ఓ అభ్యర్థిని ఎన్నుకునేందుకు నిర్ణయం తీసుకోవడానికి తగిన సమాచారాన్ని ఈ ప్రకటనలు ఓటర్లకు అందజేయడం లేదని గుర్తించినట్లు తెలిపింది. ఎన్నికల బరి అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు సమాన అవకాశాలు పొందగలిగే విధంగా ఉండటంపైనా, స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా ఎన్నికలను నిర్వహించడంపైనా అవాంఛనీయ ప్రభావాన్ని కొన్ని వాగ్దానాలు, ఆఫర్లు చూపిస్తూ ఉంటే, మౌన ప్రేక్షకుడిగా మిగిలిపోకూడదని నిర్ణయించినట్లు ఎన్నికల కమిషన్ తెలిపింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.ప్రతిపాదిత సవరణలపై అభిప్రాయాలను ఈ నెల 18నాటికి తెలియజేయాలని గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలను కోరింది. రాజకీయ పార్టీలకు ఎన్నికల ప్రవర్తన నియమావళి మార్గదర్శకాలను బలోపేతం చేయడం మాత్రమే కాకుండా ఆ పార్టీలు చేసే ఎన్నికల వాగ్దానాలను అమలు చేయడానికి నిధుల లభ్యత గురించి ఓటర్లు అంచనా వేసుకోవడానికి అధికారిక సమాచారం ఇవ్వడానికి వీలవుతుందని తెలిపింది. వాగ్దానాల స్వభావం గురించి కచ్చితంగా మదింపు చేయడం సాధ్యమవుతుందని తాను విశ్వసించడం లేదని కమిషన్ పేర్కొంది. అయితే ఎన్నికలను స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా నిర్వహించేందుకు సమీప భవిష్యత్తులోనూ, సుదూర భవిష్యత్తులోనూ ఆ వాగ్దానాల అమలు వల్ల ఎదురయ్యే ఆర్థిక పర్యవసానాలపై ఆరోగ్యకరమైన చర్చను ప్రోత్సహించడం తప్పనిసరి అని తెలిపింది. అందుకే ఆ వివరాలను వెల్లడించడం కోసం ఎన్నికల ప్రవర్తన నియమావళిలో మార్పులు చేయవలసిన అవసరం ఉన్నట్లు తెలిపింది. వాగ్దానాల అమలు కోసం నిధులను ఏ విధంగా సమకూర్చుకుంటారు? అదనంగా పన్నులు విధించడం వంటి చర్యలు తీసుకుంటారా? ఖర్చులను హేతుబద్ధం చేయడం కోసం కొన్ని పథకాల్లో కోత విధిస్తారా? ఎఫ్ఆర్‌బీఎం పరిమితులపై వాటి ప్రభావం ఎలా ఉంటుంది? మరిన్ని అప్పులను తీసుకొస్తారా? వంటి వివరాలను రాజకీయ పార్టీలు ఈ స్టాండర్డయిజ్డ్ ప్రొఫార్మా ద్వారా తెలియజేయాలని ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. వాగ్దానాన్ని అమలు చేస్తే లబ్ధి పొందేవారు ఎవరు? ఉదాహరణకు, వ్యక్తులు, కుటుంబాలు, కులాలు, మతాలు, దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నవారు, లేదా, మొత్తం జనాభా? వాగ్దానాల అమలుకు ఎంత ఖర్చవుతుంది? ఆర్థిక వనరుల లభ్యత, వాగ్దానాల అమలుకు అదనపు ఖర్చు కోసం వనరులను ఏ విధంగా సేకరిస్తారు? అదనపు వనరుల సేకరణ వల్ల రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సుస్థిరతపై పడే ప్రభావం ఏమిటి? వంటి వివరాలను ఈ ప్రొఫార్మాలో తెలియజేయాలని ప్రతిపాదించింది. కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శులు సాధారణ ఎన్నికలు జరిగే సంవత్సరంలో తాజా ఆర్థిక పరిస్థితి గురించి వెల్లడించాలని కూడా ప్రతిపాదించింది.

# ఎమ్మెల్యే ఎస్సీ అయితే అవినీతిని ప్రశ్నించవద్దా?

(మొదటి పేజీ తరువాయి)
కానీ.. ప్రశ్నిస్తే కేసు పెడతారా? అంటూ మండిపడ్డారు. మరియమ్మను లాకప్‌లో కొట్టి చంపేస్తే ఈ ఎమ్మెల్యే పోలీసుల మీద కేసు పెట్టారా? అని షర్మిల ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రి అని మాట తప్పిన కేసీఆర్ మీద కేసు పెట్టే దమ్ము ఉందా? అని ఎమ్మెల్యేను ప్రశ్నించారు. అవినీతి ఎత్తి చూపిస్తే తనపై కేసు పెట్టారు. మరి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు అంబేద్కర్ పేరు పెట్టారని, టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేసీఆర్ ఆ ప్రాజెక్ట్‌కు అంబేద్కర్ పేరు తొలగించారని.. ఆయనపై కేసు పెట్టే ధైర్యం ఉందా? అని నిలదీశారు. తనపై పెట్టిన కేసులకు షర్మిల భయపడేది లేదన్నారు. ఇక్కడ ఉన్నది వైఎస్సార్ బిడ్డ.. పులి బిడ్డని అన్నారు. జోగిపేట గడ్డ మీద డిబేట్ పెడితే అవినీతిని నిరూపిస్తామని షర్మిల సవాల్ చేశారు.

## మునుగోడు అభ్యర్థిపై కెసిఆర్ చర్చ


(మొదటి పేజీ తరువాయి)
కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డికి అప్పగించారు. నియోజక వర్గాన్ని 86 యూనిట్లుగా విభజిస్తున్నామని, ఒక్కో యూనిట్‌కి ఒక్కో ఎమ్మెల్యే ఇంచార్జ్‌గా ఉంటారని టీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇంచార్జ్‌లుగా నియమితులైన వారంతా దసరా తర్వాత తమకు కేటాయించిన గ్రామాలకు వెళ్లాలని అధిష్టానం ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రతి ఎమ్మెల్యే 20 మంది అనుచరులతో గ్రామాలకు వెళ్లాలని.. మంత్రి జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేయాలని సూచించినట్లు తెలుస్తోంది. కేటీఆర్, హరీష్ రావు ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షించనున్నారు.

## సరిహద్దుల్లో పాక్ డ్రోన్లు

(మొదటి పేజీ తరువాయి)
బీఎస్ఎఫ్ జవాన్లు కాల్పులు జరిపారు. అంతర్జాతీయ సరిహద్దు ఫెన్సింగుకు 30 మీటర్ల దూరంలో ఎగిరిన పాక్ డ్రోన్లు భారత భూభాగంలో 19 నిమిషాలుందని బీఎస్ఎఫ్ అధికారులు చెప్పారు. పాక్ డ్రోన్ల సంచారంపై అంబాలా వాయుసేన విభాగం అధికారులు, స్థానిక పోలీసులు సమాచారం అందిం చారు. బీఎస్ఎఫ్ జవాన్లు కాల్పులు జరపడంతో పాక్ డ్రోన్లు తిరిగి పాక్ భూభాగం వైపు వెళ్లాయి. పాకిస్థాన్ డ్రోన్ల ద్వారా మన దేశంలోకి ఆయుధాలు పంపిస్తుందా అనే కోణంలో బీఎస్ఎఫ్ దర్యాప్తు చేస్తోంది.

# వాహనదారుల్లో కనిపిస్తున్న మార్పు

(మొదటి పేజీ తరువాయి)
రోడ్డు భద్రత పెరుగుతుందని పోలీసులు కూడా అంగీకరిస్తున్నారు. జరిమానా ఏ రూపంలో పొంచి ఉందో తెలియని అయోమయ పరిస్థితి ఉండడంతో ముందుగానే జాగ్రత్త పడుతున్నారు.గతంలో ఉన్న నిర్లక్ష్యం ఇప్పుడు వారిలో కనిపించడం లేదని ట్రాఫిక్ పోలీసులు అంటున్నారు.. గతంలో మాదిరిగా వాహనాలను ఆపి జరిమానా విధించడం లేదు.. మనం వెళ్తుంటే మనకు తెలియకుండా ఫొటో తీసి ఆన్‌లైన్‌లో జరిమానా చలాన్ పంపిస్తున్నారు.. దీనికి తోడు నూతన వాహనం చట్టం, ట్రాఫిక్ జరిమానాలపై వాట్సప్



గ్రూప్‌ల్లో భయపెట్టే విధంగా వైరల్ అయిన వీడియోలు... ఫలితంగా నిబంధనలకు విరుద్ధంగా వాహనంతో బయలుదేరాలంటేనే ఒకటికి, రెండు సార్లు ఆలోచించాల్సిన పరిస్థితి వచ్చింది. ట్రాఫిక్ నిబంధనలను కఠినతరం చేయడం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం, భయంతో కూడిన భక్తి వల్ల వచ్చిన మార్పుతో ట్రాఫిక్ కేసులు తగ్గుముఖం పడుతున్నాయి. చాలామంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుంటే బయటకు పోవడానికి భయపడుతున్నారు. అలాగే, ఎక్కడ వాహనం ఆపాలన్నా నో పార్కింగ్ బోర్డు ఉందా అని ఒకటికి, రెండు సార్లు ఆలోచిస్తున్నారు.. అలాగే, ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద కూడా చాలా జాగ్రత్త పడుతున్నారు.గ్రీన్ లైట్ పడిన తర్వాతే బండిని ముందుకు దూకిస్తున్నారు. ఇలాంటి చిన్నచిన్న జాగ్రత్తలతో వాహనదారులు జరిమానాల బాధ నుంచి తప్పుకుంటున్నారు. ఫలితంగా వాహనదారులకే కాకుండా ఎదుటి వారు కూడా ప్రమాదాల బారి నుంచి బయటపడుతున్నారు. సిగ్నల్ జంప్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా ప్రయాణం, నో పార్కింగ్, రాంగు రూట్ ఇలా అనేక అంశాల్లో ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధించి వాటిని నేరుగా ఇంటికే చలాన్ పంపిస్తున్నారు. దీంతో లబోదిబోమంటున్న వాహనదారులు.. తాము నిబంధనలను ఎక్కడ ఉల్లాంఘించామో తెలియజేసేలా సమ యం, తేది, వాహనం ఫొటో జత చేస్తుండడంతో కిక్కురుమనలేని పరిస్థితి ఎదురవుతోంది. ఇక ట్రాఫిక్ అధికారులు వాహనాల తనిఖీ సమయంలో జరిమానా విధించే పెండింగ్ చలాన్లు ఉన్నాయా అని కూడా పరిశీలిస్తున్నారు. ఫలితంగా ఎప్పటిప్పుడు జరిమానా చెల్లించక తప్పడం లేదు. వీటన్నింటినీ అధిగమించేందుకు నిబంధనలు పాటించడమే మార్గమని భావిస్తుండడంతో కేసుల సంఖ్య తగ్గుతోందని గణాంకాలు చెబుతున్నాయి. మొత్తంగా మార్పు మంచిదన్న భావన కనిపిస్తోంది.

# మునుగోడులో త్రిముఖ పోటీ

(మొదటి పేజీ తరువాయి)
మొత్తంగా ముక్కోణపు పోటీలో విజేతలెవన్నది నవంబర్ 3నన జరిగే పోలింగ్‌లో ఓటర్లు నిర్ణయించబోతున్నారు. ప్రధాన పార్టీల ప్రచార హోరుతో.. ఈ ఉప ఎన్నిక సాధారణ ఎన్నికను తలపించింది. ఎన్నికల ఖర్చు మితిమీరిందని, అధికార దుర్వినియోగం జరిగే ఆస్కార ముందనే ఫిర్యాదులతో కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా దృష్టి పెట్టబోతోంది. గతపదిహేను రోజులుగా భారీ కాన్వాయ్‌లు, లీడర్ల హడావుడితో నియోజకవర్గమంతా బిజీబిజీగా మారింది. కులాలు, మతాలవారీగా ఓటర్లను ఆకట్టుకునేందుకు అధికార పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించింది. కాంగ్రెస్ సిట్టింగ్ సీటు కావటంతో ముందునుంచీ ప్రచారం హోరెత్తించింది. రాష్ట్ర కాంగ్రెస్ ముఖ్యులందరూ ప్రచారానికి దిగటంతో ఆ పార్టీ శ్రేణుల్లో జోష్ కనబడింది. సీఎం కేసీఆర్ సభతో టీఆర్ఎస్ సవాల్ విసురుతోంది. టీఆర్ఎస్ పార్టీ ఇతర జిల్లాల నుంచి వేలాది మందిని మోహరించింది. మంత్రిజగదీశ్ రెడ్డి అంతా తానై ప్రచారం చేస్తున్నారు. దాదాపుగా టిఆర్ఎస్ ముఖ్య నేతలంతా ఇక్కడే మకాం వేసి ప్రచారంలో పాల్గొంటారని సమాచారం. ఈ ఎన్నికల్లో తమను గెలిపిస్తే అభివృద్ధి చేస్తామని టీఆర్ఎస్ ప్రచారం సాగించింది. అభివృద్ధి కావాలంటే టిఆర్ఎస్‌నే గెలిపించాలని కోరింది. ఇంతకాలం పట్టించుకోని టీఆర్ఎస్ ఇప్పుడేం చేస్తుంది.. ప్రభుత్వానికి గుణపాఠం చెప్పండని కాంగ్రెస్ ప్రచారం సాగించింది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, సీఎం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టేందుకు బీజేపీ ప్రాధాన్యమిచ్చింది. మొత్తంగా ఈ మూడు పార్టీల నేతలు జోరుగా ప్రచారం చేపట్టారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు దాదాపు లీడర్లను ఇతర జిల్లాల నుంచి టిఆర్ఎస్ తరఫున ప్రచారం చేసే అవకాశం ఉంది. బిజెపి గ్రామాల వారీగా ప్రచార బాధ్యతలు అప్పగించింది. గత ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతి కలిసొస్తుందని, దీనికితోడు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తనను గెలిపిస్తాయని టీఆర్ఎస్ భావిస్తున్నది. బీజేపీ జోరుగా ప్రచారం చేపట్టింది. కాంగ్రెస్ నుంచి రాజీనామాచేసిన కోటిరెడ్డి ఊరూరూ..ఇల్లిల్లు తిరుగుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.
కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టేందుకు ఎక్కువ ప్రాధాన్య మిచ్చింది. బీజేపీ నేతలు మండలాల వారీగా ప్రచార బాధ్యతలు పంచుకొని ఓటుబ్యాంకుపై దృష్టి పెట్టారు.
మరోవైపు మునుగోడు కోసం టీఆర్ఎస్ భారీగా ప్లాన్ చేస్తోంది. దసరా తెల్లారి నుంచే మునుగోడు ప్రచార పర్వంలోకి టీఏర్ఎస్ శ్రేణులు ప్రవేశించనున్నారు. త్వరలో చండూరులో సీఎం కేసీఆర్ బహిరంగ సభ నిర్వహించనున్నారు. మునుగోడును కేసీఆర్ 86 యూనిట్లుగా విభజించారు. ఒక్కో యూనిట్‌కు ఒక్కో ఎమ్మెల్యేను నియమించారు. అలాగే హరీష్ రావు , కేటీఆర్‌కు సైతం ప్రచార బాధ్యతలు అప్పగించారు. ఒక్కో యూనిట్‌కు 20 మంది నేతలతో ప్రచార టీమ్‌ను ఏర్పాటు చేశారు. అక్టోబర్ 6 నుంచి గడప గడపనూ చుట్టేసేలా స్కెచ్ వేశారు. దసరా మరుసటి రోజే మునుగోడుకు వెళ్లాలని ఇన్‌చార్జ్‌లకు కేసీఆర్ ఆదేశాలు జారీ చేశారు. మునుగోడు అభ్యర్థిని బుధవారం అధికారికంగా కేసీఆర్ ప్రకటించనున్నారు.

# జమ్ము కాశ్మీర్‌లో దారుణం

(మొదటి పేజీ తరువాయి)
అనంతరం హేమంత్ ఇంటి పని మనిషి యసీర్ అహ్మద్ కనిపించకుండా పోగా.. అతడే ప్రధాన అనుమానితుడని పోలీసులు భావించారు. పరారీలో ఉన్న వ్యక్తి కోసం గాలింపు చేపట్టామని జమ్ము జోన్ అదనపు డైరెక్టర్ జనరల్ ముకేశ్ సింగ్ వెల్లడించారు. నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తే ప్రాథమికంగా కొన్ని విషయాలు తెలిశాయి. హత్య జరగడానికి ముందు.. పాదం వాచిందని లోహియా ఏదో నూనె రాసుకుంటున్నట్టు తెలిసింది. ఆ సమయంలో నిందితుడు డీజీకి ఊపిరి ఆడకుండా చేశాడు. అనంతరం పగిలిన సీసాతో గొంతు కోశాడు. మృతదేహాన్ని తగలబెట్టే ప్రయత్నం చేశాడు. లోహియా గదిలో మంటలు రావడాన్ని బయట ఉన్న భద్రతా సిబ్బంది చూశారు. లోపల నుంచి లాక్ చేసి ఉన్న గది తలుపులను బద్దలుకొట్టి వారు వెళ్లారు. పని మనిషి పరారీలో ఉన్నాడు. అతడి కోసం గాలిస్తున్నాం' అని చెప్పారు ముకేశ్. ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి నట్లు వివరించారు. హేమంత్ కుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1992 బ్యాచ్‌కు చెందిన హేమంత్ కుమార్ లోహియా.. ఆగస్టులో పదోన్నతి పొంది జమ్ముకశ్మీర్ జైళ్ల శాఖ డీజీగా బాధ్యతలు స్వీకరించారు. డీజీ హేమంత్ కుమార్ లోహియా హత్య కేసులో ఇంటి పని మనిషి జసీర్‌పై పోలీసులు అనుమానాలు వ్యక్తం చేస్తుం డగా.. ఓ కీలక ప్రకటన వెలువడింది. ఈ హత్య తమ పనేనని పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫ్రంట్-పీఏఎఫ్ఎఫ్ అనే సంస్థ ప్రకటించుకుంది. 'మేము తలచుకుంటే ఎక్క డైనా, ఎప్పు డైనా కచ్చితత్వంతో దాడి చేయగలమని హిందుత్వ పాలకులను, వారి భాగస్వాములను హెచ్చరించేందుకే ఇదంతా.

మధ్య కశ్మీర్ పర్యటనకు వస్తున్న హోం మంత్రికి ఇదొక చిరు కానుక. మున్ముందు ఇలాంటి ఆపరేషన్లు మరిన్ని చేపడతాం' అని ఆ ప్రకటనలో పేర్కొంది.

## త్వరలో విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లు కల్పిస్తాం

(మొదటి పేజీ తరువాయి)
రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్ముకశ్మీర్‌లో అణగారిన వర్గాలకు రిజర్వేషన్ ప్రయోజనాలను అందించడానికి మార్గం సుగమం అయిందని అమిత్ షా వ్యాఖ్యానించారు. గుజ్జర్లు, బకర్వాల్‌లతో పాటు పహారీ సామాజిక వర్గానికీ ఎస్టీ హోదా కల్పించి.. త్వరలో విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం జమ్ముకశ్మీర్‌లో అడుగుపెట్టిన అమిత్ షాకు.. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్వాగతం పలికారు. నవరాత్రుల సందర్భంగా రియాసి జిల్లాలోని త్రికూట కొండలపై ఉన్న ప్రసిద్ధ మాతా వైష్ణో దేవి పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన అమిత్ షా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం రాజౌరిలో బహిరంగ సభలో పాల్గొన్న అమిత్ షా కీలక ప్రకటన చేశారు. మూడు సామాజిక వర్గాల ప్రయోజనాలు పరిశీలించేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ ఏర్పాటు చేసిన జస్టిస్ శర్మ కమిషన్ సిఫారసుల మేరకు ఈ కోటా అమలు చేయనున్నట్టు వెల్లడించారు. ఎస్టీ కోటాలో గుజ్జర్లు, బకర్వాల్‌లు, పహారీలకు ఎలాంటి తగ్గుదల ఉండదన్న ఆయన.. ప్రతి ఒక్కరూ తమ వాటాను పొందుతారని స్పష్టం చేశారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్ము కశ్మీర్‌లో అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు అందించేందుకు మార్గం సుగమమైందని అమిత్ షా అన్నారు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి కాగానే ఆయా వర్గాల ప్రజలు రిజర్వేషన్ ప్రయోజనాలు అందిస్తామన్నారు. ఆర్టికల్ 370 ఉపసంహరణతో గిరిజన తెగలకు రిజర్వేషన్లు కల్పించేందుకు మార్గం సుగమమైంది. రిజర్వేషన్లపై ఏర్పాటు చేసిన జస్టిస్ శర్మ కమిషన్ తన సిఫారసులను మాకు అందజేసింది. పహారీ, బకర్వాల్, గుజ్జర్లకు రిజర్వేషన్లు కల్పించాలని సిఫారసు చేశారు. ప్రధాని మోదీది చాలా పెద్ద మనసు. చట్టపరమైన ప్రక్రియ పూర్తి కాగానే పహారీ, బకర్వాల్, గుజ్జర్ల ప్రజలు రిజర్వేషన్ ప్రయోజనాలు పొందుతారని చెప్పేందుకే వచ్చానని అమిత్ షా అన్నారు. ఈ సందర్భంగా జమ్ము కశ్మీర్‌లోని ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కేవలం మూడు రాజకీయ కుటుంబాలు రాష్ట్రాలు పాలించేవని.. ఇప్పుడు ఆ విధానం మారిందన్నారు. పారదర్శక ఎన్నికల ద్వారా పంచాయతీలు, జిల్లా కౌన్సిల్‌లకు ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. జమ్ముకశ్మీర్ అభివృద్ధి ప్రధాని మోదీ ప్రాధాన్యతని.. అభివృద్ధి, సంక్షేమం కోసం మోదీని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాదులపై మోదీ ప్రభుత్వం తీసుకున్న పటిష్టమైన చర్యల కారణంగా జమ్ముకశ్మీర్‌లో భద్రతా పరిస్థితి మెరుగు పడిందన్నారు. ఫలితంగా ప్రతి ఏటా 1,200 మంది భద్రతా బలగాలు ఉగ్రవాదంపై పోరులో ప్రాణాలు కోల్పోతుండగా.. ఈ ఏడాది ఆ సంఖ్య 136 తగ్గిందన్నారు. జమ్ముకశ్మీర్‌లో పహారీలకు ఎస్టీ హోదా మంజూరైతే ఒక భాష మాట్లాడే సమూహానికి దేశంలో రిజర్వేషన్లు కల్పించడం ఇదే తొలిసారి కానుంది. ఇది కార్యరూపం దాల్చాలంటే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో రిజర్వేషన్ల చట్టాన్ని సవరించాల్సి ఉంటుంది. ఇటు అమిత్ షా పర్యటన వేళ జమ్ముకశ్మీర్ జైళ్ల డీజీ హత్య జరగడం వల్ల భద్రతను కట్టుదిట్టం చేశారు. చాలా ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలను నిలిపేశారు. బహుళ అంచెల భద్రతా ఏర్పాట్లు చేసి అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఆర్మీ, పోలీసు, పారా మిలటరీ బలగాల సంయుక్త బృందాలతో పహారాను పెంచారు.

# టిఆర్ఎస్ టు బిఆర్ఎస్ : నవశకానికి చంద్రోదయం

(మొదటి పేజీ తరువాయి)
ఏర్పాటు చేసే జాతీయ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో కూడా అడుగుపెట్టనుంది. ఆయన ఇప్పటికే ఏపీలోని టీడీపీ నేతలను సంప్రదించారని సమాచారం. ఆ రాష్ట్ర టీడీపీ, బీజేపీ నేతలు కొందరు తమతో టచ్‌లో ఉన్నారని ఇక్కడి నేతలు తెలిపారు. కొత్త పార్టీలోకి అనేక చేరికలు ఉంటాయని.. టీడీపీకి చెందిన కొందరు ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా వస్తారని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, విజయనగరం, కృష్ణా, కడప తదితర జిల్లాలకు చెందిన కొందరు నాయకులు తమతో టచ్‌లో ఉన్నారని టీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.

వీరిలో కొందరితో కేసీఆరే నేరుగా మాట్లాడారని అంటున్నారు. సమైక్యాంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు.. టీడీపీలో ఉన్న పలువురు కేసీఆర్‌కే కాకుండా... టీఆర్ఎస్‌లోని పలువురికి సన్నిహితంగా ఉన్నవారే. వీరిలో కొందరు బీఆర్ఎస్ ఏర్పాటుపై సంతోషం వ్యక్తం చేశారని, పార్టీలో చేరి క్రియాశీలంగా ఉండేందుకు ఆసక్తి కనబరిచారని పేర్కొంటున్నారు. ఆంధ్రలోనూ తమ పార్టీ శాఖ ఉంటుందని, క్రమంగా దానిని ఏర్పాటు చేస్తామని చెబుతున్నారు. ఇంకోవైపు.. బీఆర్ఎస్ ఏర్పాటు తర్వాత పలు రాష్ట్రాల్లోరాజకీయ సమీకరణలు మారతాయని కేసీఆర్ అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటకల్లో రాజకీయ మార్పులు ఉంటాయని భావిస్తున్నారు.

జాతీయ పార్టీగా గుర్తింపు పొందేందుకు అవసరమైన ఎమ్మెల్యేలు, ఎంపీల స్థానాలను గెలుచుకోవడం పెద్ద కష్టమేమీ కాదని టీఆర్ఎస్ నేతల వద్ద ధీమా వ్యక్తంచేశారు. ఇకపోతే ఏపీలో మూడు ప్రధాన పార్టీలు ఉన్నాయి. అధికార వైసీపీ కిక్కిరిసిపోయి ఉంది. అందులో లెక్కకు మిక్కిలిగా నేతలు ఉన్నారు. అయితే అధికార పార్టీలో తమకు



సరైన అవకాశాలు దక్కపోతే చాలా మంది కచ్చితంగా ఇతర పార్టీల వైపు చూస్తారు. ఆ విధంగా చూస్తే వైసీపీ నుంచి ఏమైనా జంపింగ్స్ సాగుతాయా అన్న చర్చ కూడా ఉంది. అదే విధంగా చూస్తే టీడీపీ విపక్షంలో ఉంది. టికెట్లు రాకపోయినా లేక రేపటి రోజున పొత్తులలో భాగంగా టికెట్లు రావు అనుకున్న వారు కేసీయార్ పార్టీ వైపు వెళ్తారా అన్న చర్చ కూడా ఉంది. జనసేనలో ఉన్న వారు కూడా డబ్బున్న పార్టీగా కేసీయార్ జాతీయ పార్టీ దూసుకుని వస్తే వెళ్ళడానికి రెడీ అవుతారా అన్నది కూడా ఒక చర్చ. ఇక ఏ పార్టీలోనూ చేరడానికి ఇష్టం లేని నాయకులు ఉన్నారు. కాంగ్రెస్ లో అలాంటి వారు చాలా మంది ఉన్నారు. వారంతా తమ సొంత పార్టీ కాంగ్రెస్ ఎదుగుతుంది అన్న నమ్మకం లేకున్నా మరో దారి లేకుండా ఉన్నారు. అలాంటి వారు కేసీయార్ కొత్తగా జాతీయ పార్టీ పెడితే చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అంటున్నారు. దీంతో కేసీయార్ కొత్త పార్టీ మీద చాలా రకాలుగానే విశ్లేషణలు అయితే ఉన్నాయి. ఏపీ రెండుగా విడిపోయినా తెలంగాణాలో టీయారెస్ ఉన్నా హైదరాబాద్ ని వీడని వారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో ఏపీ నుంచి వ్యాపారాల మీద ఉన్న వారు కూడా అనేక మంది రాజకీయాల్లో ఉన్నారు. వారంతా కేసీయార్ పార్టీలో చేరడం ద్వారా తమకు ఎలాంటి వ్యాపార ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చు అని చూస్తున్నారు. తమకు లక్ కలిసి వస్తే పదవులు ఏమైనా దక్కుతాయని కూడా ఊహిస్తున్నారు. మొత్తానికి కేసీయార్ పార్టీ పెడితే చేరడానికి ఎక్కువగా అవుట్ డేటెడ్ లీడర్స్ అలాగే వివిధ పార్టీలో నో చాన్స్ అనిపించుకుంటున్న వారే ఉన్నారని అంటున్నారు. కేసీయార్ పార్టీకి ఏపీలో కావల్సినత చర్చ గుర్తింపు దక్కించేందుకు వీరు ఉపయోగపడతారు అని అంటున్నారు.

## మహిషాసురమర్ధిని అలంకారంలో భద్రకాళి అమ్మవారు



**హన్మకొండ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** వరంగల్ జిల్లాలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో దేవీశరన్నవరాత్ర మహోత్సవములు అంగరంగవైభవం గా నిర్వహిస్తున్నారు. భద్రకాళి అమ్మవారు ఈ రోజు మహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిస్తున్నారు. దసరా తొమ్మిది రోజుల్లో పూజలు చేయకపోయినా ఈ ఒక్కరోజు వ్రతం ఆచరిస్తే నవరాత్రుల పుణ్య ఫలం దక్కుతుందని శాస్త్రాల్లో ఉంది. అష్టమి తిథి చాలా విశిష్టం గా పరిగణించబడుతుంది. అమ్మవారి దర్శనం పరాక్రమమును కలిగిస్తుందని అర్చకులు తెలిపారు.

## త్రిశక్తి ఆలయంలో అన్నదానం

**మెట్ పల్లి అక్టోబర్ 04 (ప్రజామంటలు):** మెట్ పల్లి త్రిశక్తి ఆలయంలో దుర్గామాత మండపంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు మూడు హెూమాలతో పురోహితులు విధమౌళి శర్మ వేదమంత్రాలతో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం భక్తులకు ప్రసాద తీర్థప్రసాదాలు అందించిన అనంతరం



అన్నదాన కార్యక్రమం జరిగింది. అమ్మవారికి పెద్ద ఎత్తున మహిళలు ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు ధ్యానపల్లి రాజారాం, శ్రీనివాస్, బెతు భాస్కర్, ధ్యానపల్లి గణేష్, గుజ్జేటి శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తిలో బతుకమ్మ సంబరాలు

### 11 మందికి బహుమతులు

**ఎల్కతుర్తి అక్టోబర్ 04 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ చౌక్ వద్ద గ్రామ మహిళలు మొత్తం అందరూ బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం జరిగినది. ఇందులో భాగంగా వచ్చిన బతుకమ్మలకు స్థానిక సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు కదారి రాజు ఎంపిక చేసి 11 మందికి



బహుమతులు అందించడం జరిగింది. ఆడపడుచులు అంతా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎక్కడికక్కడ పోలీసు బందోబస్తు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామ వార్డుసభ్యులు పోలీసులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, కారోబార్, గూడెల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.



మహర్నవమి సందర్భంగా ఉప్పలమ్మ అమ్మవారికి ఏకాదశ సహస్ర గాజుల పూజ అలంకరణ. పూజారి వారణాసి పవన్ శర్మ నిర్వహించగా పాల్గొన్న వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, ఆరుట్ల శోభ అనంతరెడ్డి, ఓరుగంటి ఆంజనేయులు, చెంచారపు పల్లవి సోమిరెడ్డి, మార్గం రవి, ఓరుగంటి శ్రీనివాస్, గట్టు దామోదర్, లగిశెట్టి వీరలింగం, ఎర్రం ప్రసాద్, ఓరుగంటి శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, మైలారపు సంపత్, ముసం స్వామి, నరసమ్మ

## దేవి శరన్నవరాత్రులలో జెఎస్ఆర్ కు ఘన స్వాగతం

**సైదాపూర్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ సైదాపూర్ మండల్, ఎగ్లాస్పూర్ గ్రామస్తుల ఆహ్వానం మేరకు గ్రామానికి విచ్చేసిన బిజెపి నాయకులు వృక్ష ప్రసాద దాత జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి. ఎగ్లాస్పూర్ గ్రామప్రజలు



ఘన స్వాగతం పలికారు.. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం గ్రామ ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు, గ్రామ ప్రజల అందరికీ శ్రీ (దుర్గాదేవి) అమ్మవారి,ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని కోరారు. నన్ను ఆహ్వానించి ఘనంగా స్వాగతం పలికిన, నా అభిమానులకు గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.. ఆ అమ్మవారి దయతో హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఎగ్లాస్పూర్ గ్రామ ఎంపీటీసీ జల్ల మల్లేశం, కనుమల్ల విజయ కొండయ్య, ఉప సర్పంచ్ పొన్నం మాలతి తిరుపతి, రమేష్, రఘువరన్, విజయ్ ,రాఘవరెడ్డి, సాయి సాదిక్, నవీన్, అగస్త్య, కార్తీక్ ప్రవీణ్ రెడ్డి తదితరులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# తొందర వద్దు.. నిదానం ముద్దు..

### ● డ్రైవింగ్ చేసే ప్రతీ ఒక్కరికీ విన్నపం

**సికింద్రాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** డ్రైవింగ్ చేసే ప్రతీ ఒక్కరికీ విన్నపం. దసర పండుగ సందర్భంగా.. తమ సొంత ఊళ్లకు వెళ్లే... ప్రతీ ఒక్కరికీ ముఖ్య గమనిక ......ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో తొమ్మిది నెలలు వేచి చూడాలి. నడవడానికి 2 సంవత్సరాలు. స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు, ఓటు హక్కు కై 18 సంవత్సరాలు, ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు, పెళ్లి కోసం 25 నుండి 30 సంవత్సరాలు ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము. కానీ ఓవర్ టేక్ చేసే సమయంలో, వాహనాలు నడుపుతున్నపుడు 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము. తర్వాత తప్పిపోయి ఏమన్నా ఆక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి. కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి. ముందు వెళ్ళేవాడు వెళ్లనీ. వెనకాల హాయిగా వెళ్లిపో....దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ.., హెల్మెట్ వాడుతూ.., వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి, మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి. మీకోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి...జాగ్రత్తగా వెళ్ళండి... హ్యాపీ జర్నీ..



మీ...
స్కై ఫౌండేషన్. సికింద్రాబాద్
9393613555

## దేవి నవరాత్రోత్సవ వేడుకల్లో మర్రి శశిధర్ రెడ్డి

**సికింద్రాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** దేవి నవరాత్రోత్సవాల సందర్భంగా సనత్ నగర్ డివిజన్ లోని హన్మాన్ మందిరంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాన్ని మంగళవారం మాజీ మంత్రి, ఎన్.డీ.ఎమ్.ఏ. మాజీ వైస్ ప్రెసిడెంట్ మర్రిశశిధర్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా ఆయన స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి అమ్మవార్లను దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమీర్పేట దుర్గామాత ఆలయంలోని అమ్మవారిని, బల్కంపేట లోని ఎల్లమ్మ ఆలయాన్ని మర్రి శశిధర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వేద పండితులు శాలువాతో మర్రి శశిధర్ రెడ్డిని సత్కరించి, అమ్మవార్ల ఆశీర్వచనాలు చెప్పారు. తీర్థ ప్రసాదాలను అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దయానంద్, వెంకట్ రాజ్, రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## అధ్వాన్నంగా గాంధీ ఆసుపత్రి డ్రైనేజీ వ్యవస్థ

**సికింద్రాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** రాష్ట్రం లోనే పెద్ద ఆసుపత్రిగా పేరుగాంచిన గాంధీ ఆసుపత్రిలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తి అధ్వాన్నంగా మారింది. అలైన్ మెంట్ సక్రమంగా లేక ఆసుపత్రిలోని మురికినీరు బయటకు వెళ్ళలేకపోతుండటంతో మెయిన్ బిల్డింగ్ సెల్లార్ లో డ్రైనేజీ వాటర్ పారుతోంది. సెల్లార్ లో పేషంట్లు, డ్యూటీ డాక్టర్లకు ఫుడ్డు ను తయారు చేసే డైట్ క్యాంటీన్ తో పాటు మెడికల్ స్టోర్ గదులు, లాండ్రీ, సిబ్బంది వాహనాల పార్కింగ్, తదితర విభాగాలు ఉన్నాయి. సెల్లార్ లోని కారిడార్ లో మురికినీరు ప్రవహిస్తుండటంతో దుర్గంధంతో పాటు, పారిశుద్ధ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. మంగళవారం సెల్లార్ లోని మెడికల్ స్టోరేజీ గదుల ముందు ఇలా మురికి నీరు ప్రవహించింది. ఓ వైపు గాంధీలో మౌళిక వసతులు లేకపోవడంతో పేషంట్లు, ఉద్యోగ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని, మరోవైపు ఇటీవల గాంధీ విగ్రహంతో పాటు బ్యూటిఫికేషన్ పనులకు ఏకంగా రూ. 2.50 కోట్లకు పైగా నిధులను ఖర్చు చేయడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. పైపై మెరుగులు కాకుండా కనీస వసతులపై పాలకులు దృష్టి సారించాలని పలువురు సూచిస్తున్నారు.




## జువ్వాడి రత్నాకర్ రావు జయంతి

**మెట్ పల్లి అక్టోబర్ 04 (ప్రజామంటలు):** మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర మంత్రి బుగ్గారం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి



రత్నాకర్ రావు జయంతి పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆయన ఫోటోకు పూలమాల వేసి ఘనంగా జయంతి జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఆయన మంత్రిగా ఎమ్మెల్యేగా ఆయన చేసిన సేవలు కొనియాడారు పేదల గురించి ఎప్పుడూ ఆయన అన్ని విధాల సహాయ సహకారాలు అందించే వారిని ఎప్పుడూ పేదల మనిషిగా మంచి గుర్తింపు పార్టీలో గాని ప్రజల్లో గాని మమేకమై ఉన్నారని అందరితో కలిగిరింపుగా ఉండే వ్యక్తి ఈరోజు లోకంలో లేనందుకు ఎంతో బాధగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం, మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కార్యదర్శి తుమ్మల పెల్లి రాంప్రసాద్, కొమిరెడ్డి లింగారెడ్డి, డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, ఆఫీస్, కొమ్ముల తిరుపతిరెడ్డి, అందే మారుతి, పుల్ల రాజా గౌడ్, బాస రాజేశ్వర్ ఈశ్వర్ రెడ్డి, ఆడేపు రమణ, కంబ సురేష్, ముఖిమ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ కమిటి "నూతన కార్యవర్గం"

**జనగామ అక్టోబరు 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లా సూర్యాపేట రోడ్డులోని శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ కమిటి సర్వసభ్య సమావేశం అధ్యక్షులు కాల్వ జగపాల్ రెడ్డి అధ్యక్షతన జరిపి నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షు లుగా గంగరాజు శ్రీనివాస రావు (గెజిటెడ్ హెడ్మాస్టర్), ఉపాధ్యక్షులు దొర్నాల మనోహర్ (పంచాయతీ సెక్రటరీ), ప్రధాన కార్య దర్శి రాజరికం బ్రహ్మాచారి (ప్రిన్సిపాల్, సాహితీ జూనియర్ కాలేజి) కోశాధికారి పొట్టబత్తిని భాస్కర్ (టీచర్), సహాయ కార్యదర్శి కాయితోజు భద్రయ్య (టీచర్), కార్యవర్గ సభ్యులు కూరపాటి శ్రీనివాస్( బిజినెస్), బీటుకూరి శేష కుమార్( టీచర్), పోతు అనిల్ బాబు ( ప్రిన్సిపాల్ మైనారిటీ రెసిడెన్షియల్ కాలేజీ), అద్దంకి అలివేలుమంగ తాయారు (టీచర్) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





తెలంగాణ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎన్నికలలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ (జోన్) గా ఎన్నికైన డా. గంగ సాగర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్ ఘనంగా సన్మానం చేశారు. పాల్గొన్న మర్రి నర్సయ్య, ఎండీ వాజిత్‌లు



తరిగొప్పులలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి మొక్కులు చెల్లించి, మహిసాసురుని దగ్ధం చేస్తున్న ఎస్సై డి నరేష్ యాదవ్, ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి. పాల్గొన్న యువకులు, తదితరులు

## యువకునిపై హత్యాయత్నం

**జనగామ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లా జఫర్ ఘడ్ మండలంలోని ఉప్పుగల్ గ్రామానికి చెందిన గాదెపాక అనీల్ అనే వ్యక్తిపై సోమవారం రాత్రి హత్యాయత్నం జరిగినట్లు ఎస్సై బి. మాధవ్ గౌడ్ తెలిపారు. గాదెపాక అనీల్ ఇంటి పక్కనే ఉండే బొందుగుల రాజు అనే వ్యక్తి విచక్షణ రహితంగా కత్తితో గొంతు మీద, ఛాతి మీద, వీపు మీద పలుసార్లు పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. రక్తం మడుగులో ఉన్న అనీల్ ను తన కుటుంబ సభ్యులు 108 లో ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకెళ్ళారు. అనీల్ పరిస్థితి విషమంగా ఉందని, వైద్యులు చికిత్స అందిస్తున్నారు. నిన్న రాత్రి కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.









# కెసిఆర్ ప్రయత్నం ఫలించేనా?

తెలంగాణలో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. కొత్తగా రాజకీయ పార్టీలు బలం ప్రదర్శనలకు తెలంగాణ వేదికగా మారుతోంది. జాతీయరాజకీయాల్లో బలం చాటాలన్న ఆకాంక్ష మేరకు కెసిఆర్ కొత్త పార్టీకి శ్రీకారం చుట్టబోతున్న వేళ..అది దేశంలో ఎలాంటి ప్రభావం చూపుతుందన్నదే ముఖ్యం. ఇంతకాలం టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం లేదనుకుంటున్న దశలో అనూహ్యంగా బిజెపి దూసుకుని వచ్చింది. ఈ క్రమంలో కెసిఆర్ కొత్త పార్టీకి దసరా ముహూర్తంగా నిర్ణయించుకున్నారు. తెలంగాణలో తిరుగులేని నేతగా ఉంటున్న సమయంలో విపక్షాల నుంచి సవాళ్లు, కేంద్రం నుంచి సవాళ్లు ఎదురువతున్న క్రమంలో మోడీని ఢీకొంటానని ప్రకటించినకెసిఆర్ అందుకు అనుగుణంగా కొత్త పార్టీని ఏర్పాటు చేయబోతన్నారు. ప్రస్తుతం ఉన్న టిఆర్ఎస్ ప్రాంతీయ పార్టీని జాతీయపార్టీగా మార్చబోతున్నట్లుగా సంకేతాలు ఇచ్చారు. ఈ క్రమంలో దేశంలో అనేకానేక ప్రాంతీయ పార్టీలు ఎవరికి వారు రాజకీయాలు నెరపుతున్నారు. అందరూ ఎవరికి వారే హీరోలుగా భావించుకుంటు న్నారు. కెసిఆర్ ఇప్పటికే అనేకమంది నేతలను కలుసుకున్నా ఏ ఒక్కరు కూడా పెద్దగా పట్టించుకోలేదు. ఈ క్రమంలో బీహార్ సిఎం నితీశ్,మాజీ సిఎం లాలూ ప్రసాద్ యాదవ్‌లు సోనియాతో కలిసి విపక్ష కూటమి ఏర్పాటుపై చర్చించారు. ఈ దేశంలో కాంగ్రెస్ లేకుండా విపక్షం అసాధ్యమన్న సంకేతాలు వచ్చాయి. బీజేపీ అధికారంలోకి రావడానికి ముందు పదేండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లో ఒక్కసారిగా నిస్సత్తువ ఆవరించింది. కాంగ్రెస్ బలహీనం కావడంతో ఆ శూన్యతను సంపూర్ణం చేయడంలో ప్రాంతీయ పార్టీలు విఫమయ్యాయి. మరోపక్క ములాయం, లాలూ, శరద్‌యాదవ్ వంటి సీనియర్ నేతలు జాతీయ రాజకీయ యవనికపైనుంచి కనుమరుగైపోయారు. సోషలిస్టు, కమ్యూనిస్టు భావజాలాలు ప్రాసంగికతను కోల్పోయా యి. ఈ దశలో దేశాభివృద్ధే ఎజెండాగా ఒక ప్రత్యామ్నాయ రాజకీయ వ్యవస్థ నిర్మాణం అవసరమైందని కెసిఆర్ భావిస్తున్నారు. ఈ అంశం గురించే ముఖ్యమంత్రి కేసీఆర్ పదే పదే చెప్తున్నారు. 'పార్టీల జెండాలు.. వాటి ఎజెండాలు కాకుండా.. ప్రజల ఎజెండా దేశానికి కావాలని కెసిఆర్ భావిస్తున్నారు. ఈ దేశాన్ని గాడిన పెట్టాలంటే మరో వేదిక రావాలని భావిస్తున్నారు. ఆ వేదికకు తెలంగాణెళి నాయకత్వం వహించాలనే ఆకాంక్షను కేసీఆర్ ఇటీవల అనేక బహిరంగ సభల్లో.. సమావేశాల్లో గొంతెత్తి నినదించారు. ఇది రాజకీయ నినాదం కాదు.. ప్రజల ప్రగతి నినాదం. ఈ దిశగానే కేసీఆర్ జాతీయ పార్టీ నిర్మాణం వైపు అడుగులు వేస్తున్నారు. మోదీ పాలనలో ప్రభుత్వం అంటే లాభ నష్టాలు బేరీజు వేసుకొనే వ్యాపార సంస్థలా మారిపోయిందని కెసిఆర్ పదేపదే విమర్శిస్తున్నారు. విద్యుత్తు మార్కెట్ ధరకు కొనుక్కోవాలి. గ్యాసు మార్కెట్



ధరకు కొనుక్కోవాలి. నిత్యావసరాలు, పెట్రోలు.. ఇలా ప్రతీదీ మార్కెట్ ఆధారితంగా ప్రజలు అందుకోవాలి. భారతదేశం సంక్షేమరాజ్యమని మనం లిఖించుకొన్న రాజ్యాంగ లక్ష్యాల స్ఫూర్తిని పూర్తిగా మార్చివేస్తున్నది. ఉమ్మడి అంశాలు కేంద్రం, రాష్ట్రాలు ఉమ్మడిగా నిర్వహించాలని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వీటన్నింటినీ ఒక్కటొక్కటిగా తన చేతుల్లోకి తీసుకొంటు న్నది. రాజ్యాంగం ప్రవచించిన సమాఖ్యస్ఫూర్తికి క్రమంగా తూట్లు పొడుస్తున్నది. జీఎస్టీ పేరుతో పన్నుల వ్యవస్థ, సంస్కరణల పేరుతో విద్యుత్తు.. దొడ్డిదారి చట్టాలతో వ్యవసాయం.. ఒక్కటే విద్యావిధానం పేరుతో విద్యారంగాలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా పట్టు బిగించింది. రాష్ట్రాలవారీగా విభిన్నంగా ఉన్న ఈ రంగాలన్నింటికీ ఒక ఏకరూపత తేవాలనే కుట్ర పన్నుతున్నదన్నది కెసిఆర్ ప్రధాన ఆరోపణగా ఉంది. ఇందుకోసం రాష్ట్రాల గొంతు నొక్కుతున్నదని ఎప్పటి నుంచో వాదిస్తున్నారు. ఈ క్రమంలో బిజెపికి ప్రత్యమ్నాయం అవసరమని వాదిస్తున్నారు. బలహీనం చేస్తున్నది. బహుముఖీనమైన ప్రాంతీయత్వమే భారతదేశ అస్తిత్వం. ఈ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి విస్తృత జాతీయ వేదిక అవసరం. బీజేపీ నిరంకుశ పోకడలను బలంగా నిలువరించడానికి జాతీయ పక్షం అనివార్యమవుతున్నది. తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ దిశగా ఒక్కడై కదులుతున్నారు. ఈ ÷-రమంలో ఆయన ఏ మేరకు రాణిస్తారన్నది చూడాలి. ఇకపోతే తెలంగాణలో ఇప్పుడు రేవంత్ రెడ్డి పిసిసి చీఫ్ కావడంతో ఒక్కసారిగా రాజకీయాలు మారుతున్నాయి. ఎంతగా అంటే బిజెపికన్నా కాంగ్రెస్ ముందు స్థానం చేరుకునే అవకాశాలు లేకపోలేదు. ఇదే సమయంలో వైఎస్ షర్మిల తన పార్టీని ప్రకటించిపాదయత్ర చేస్తున్నారు. ఆమె తెలంగాణ ప్రజల పక్షాన పోరాడుతానని అంటున్నారు. అయితే ఆమె పాత్ర పరిమితమే అన్నది ముమ్ముందు తేల నుంది. అయితే తాజా రాజకీయాలు ఏ మేరకు ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తీరుస్తాయన్నది ముమ్ముందు జరిగే పరిణామాలను బట్టి అంచనా వేయాల్సి ఉంది. ఇంతకాలం అధికార టిఆర్ఎస్‌కు తిరుగు లేకుండా పోయింది. దీనికితోడు బిజెపి కేవలం విమర్శలకే పరిమితం కావడం మినహా ప్రజలపై పెద్దగా ప్రభావశీలంగా పనిచేయలేక పోతున్నది. కెసిఆర్ మీద ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకునే ప్రతయ్నం తప్ప దేశంలో అధికారంలో ఉన్న పార్టీగా ప్రజలకు జరగుతున్న ప్రయోజనాలు కానరావడం లేదు. మారుతున్న రాజకీయ పరిణామ క్రమంలో పార్టీని బలోపేతం చేయడం లక్ష్యంగా రేవంత్ సమీకరణాలను మార్చుకునే అవకాశం ఉంది. ఇకపోతే తెలంగాణ ఉద్యమంలో ముందువరసలో ఉన్న అనేకమంది ఉద్యమకారులు, యువత, నిరుద్యోగులు బిజెపిని అనుసరించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యమ సమయంలో అందరినీ కదిలించిన ప్రొఫెసర్ కోదండరామ్ సైతం వెనకబడిపోయారు. ఆయన ఎలాంటి పిలుపు ఇచ్చినా పెద్దగా స్పందన రావడం లేదు. ఈ దశలో మరో సంఘటిత రైతాంగ ఉద్యమం అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్ అన్నారు. దోపిడీ నుంచి రైతులకు రక్షణ కోసం కొత్త ఉద్యమానికి అందరూ ఏకం కావాలని కోదండరామ్ అంటున్నారు. ఈ క్రమంలో అందరినీ కాదనుకున్న కెసిఆర్ ఇంటగెలిచి రచ్చ గెలవాలి. ఇక్కడ ప్రజల్లో తీవ్ర అసమ్మతిని ఎదుర్కొంటున్న కెసిఆర్ జాతీయరాజకీయాలను ఎలా ఎదుర్కొంటారో చూడాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

# మారిన మనిషి

ఒక్కసారి పంట పండిందంటే చాలు రెండేండ్లు కరువు కాటకాలు ఉండని పరిస్థితి రాజయ్యది. ఈ సారి వరి నాట్లు మొదలు ,కోతల వరకు చాలా జాగ్రత్తగా దగ్గరుండి మరి చూసుకున్నాడు. దీంతో ఆశించిన విధంగానే తిండి గింజలు చేతికందాయి. ప్రతి గింజనూ ఎంతో అపురూపంగా బస్తాలలో నింపి ఇంటిలోని గదిలో భద్రపరచాడు.



ఆ గదిలో ఒక నల్లని ఎలుక వచ్చిపోతూ ఉండేది. దానికి నాలుగు చిన్న చిన్న పిల్లలు,అవి అమ్మ ఎలుకను వదిలి ఎప్పుడూ ఉండేది కావు. గదిలో ఎలుకల సంచారం ఎక్కువగా ఉందని ఆ గదిలో ధాన్యం పాడుచేస్తాయని భావించిన రాజయ్య ఎలాగైనా మందు పెట్టి వాటిని చంపాలని అనుకున్నాడు.

అనుకున్న విధంగా శనగగింజల పొడి కొట్టి అందులో మందు కలిపి వాటికి కనబడే లాగా ఉంచాడు. ఇదంతా తెలియని ఎలుక పిల్లలలో ఒక పిల్ల దానిని ముట్టి కొంచెం తినేసింది. కంగారు పడిన తల్లి ఎలుక దానిని గబగబా నీటి తొట్టె దగ్గరకు తీసుకు వెళ్లి క్రిందవైపు ఉన్న నీటిని దాని నోటి దగ్గరపోసి ఎలాగోలా ప్రాణాపాయం నుంచి తప్పించింది.

ఓ రోజు అలసిపోయి ఇంటికి వచ్చిన రాజయ్య దగ్గరకు పరిగెత్తుకుంటూ వచ్చి పక్కన కూర్చుంది ఆయన కూతురు కోమలి "నాన్న , నాన్న ఇది చూడు"అంటూ ఓ అరుదైన చిన్న మెరిసే రాయి లాంటి పదార్థాన్ని చేతి ఉంచింది.

ఆశ్చర్యం వేసింది రాజయ్యకు "ముందు ఇది ఎక్కడ దొరికిందో చెప్పు"అంటూ కోమలిని అడగ్గానే "అది మన తిండి గింజలున్న గదిలో ఎలుక బొరియ దగ్గర "అంటూ చేయి చూపించింది. వెంటనే రాజయ్య దాన్ని తన తల్లి దగ్గరకు తీసుకెళ్లి చూపించాడు.

"అవును రా . . . అది ఇదే. . . నీకు నేను చిన్నప్పుడు చెప్పేదాన్ని కదా మీ ముత్తాతలు వజ్రాల వ్యాపారం చేసేవారని , దానిలో ఒక విలువైన వజ్రమే ఇది . అప్పట్లో వారు వాటిని ఎక్కడో నేల మాళిగలలో దాచారని మీ నాన్న గారు చదివారంట, కానీ దాన్ని కనుక్కోవడం ఆయన వల్ల కాలేదు ఇన్నాళ్లకు నీ కూతురు కనిపెట్టింది. ఇక్కడితో నీ కష్టాలు అన్ని గట్టెక్కేస్తాయి " అంటూ కళ్ళ వెంబడి వస్తున్న దారను తుడుచుకుంది.

రాజయ్య ఇక తన కష్టాలు అన్నీ తీరిపోతాయని తన కూతుర్ని పిలుచుకొని ఎలుక పెట్టిన బొరియ దగ్గరకు వెళ్ళాడు. అప్పుడు ఒక్కసారిగా ఆలోచన మొదలైంది.

"నేను మనిషిని అయివుండి ఆలోచించగలిగే జ్ఞానం ఉండి కూడా ఓ పిడికెడు గింజలు తినే ఈ నోరులేని జీవాల్ని చంపాలనుకున్నాను. కానీ ఇప్పుడు దానికి నా కష్టం, ఈ వజ్రంవిలువ ఏ మాత్రం తెలియక పోయినా నాకు వీటిని లోపల నుండి బయటకి వేయబట్టి నేను చూడగలిగాను". అంటూ పశ్చాత్తాప మనసుతో వాటికి ఎటువంటి హానీ చేయకుండా ఆ బొరియను తీసి అందులోపలి విలువైన వజ్రాలను జాగ్రత్త పరిచి. ఆ ఎలుకలు అలవాటు ప్రకారం రాత్రికి అదే గదికి రాగానే వాటికోసం యధాతథంగా ఒక బొరియ తీసి కొన్ని తిండి గింజలను కూడా వేయడం మొదలు పెట్టాడు.

కేవలం వాటికి పై మాత్రమే కాక ఆ క్షణం నుండి ఎవరైనా సరే తెలిసి తెలిసి అపకారం చేయరాదని. వీలైతే కాసింత ఉపకారం చేయాలని కూతురికి నేర్పి తానూ అలవారుచుకున్నాడు. ఆ వజ్రాలను అమ్మి ఆడంబరాలకు పోకుండా పొలంపై పెట్టుబడి పెట్టి తిండి గింజలను పండిస్తూ అన్నం పెట్టే రైతుగా మంచిపేరు తెచ్చుకున్నాడు.

– సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట, 8639635907

# లేనితనం సూర్ల జెక్కాలె... లండుతనం మంచిది కాదు.

ఎప్పటికైన ఎవ్వలకైన మంచితనంతోనే తప్పక జయ మైతది.
చెడ్డతనం అస్సల్ పనికి రాదు.లంగతనాన్ని తుంగల దొక్కాలె.
దొంగతనాన్ని గంగల గల్వాలె.వంగ
లేనితనం సూర్ల జెక్కాలె.లండుతనం మంచిది కాదు.
గసోంటిదే సోమరితనం.ఏ మనిషిని గూడ పల్స తక్క
తనం చేయద్దు.
తెలివితక్కువతనం మంచిదిగాదు.గందుకేనేమో, తక్కువతెలివి
తన్నుల కార్ణం,ఎక్కువతెలివి ఏడ్పుల
కార్ణం అన్నరు.చిన్నతనంల మంచిగ చదువుకోవాలె. ముసలితనం
ఓ రకంగ శాపమే.పడుసు పెడుసు అని
ఒగ సామెత.కని పడుసుతనం సూడ సక్కదనం గదా
గాడిదిపిల్ల కోమలం అని శాత్రం ఉత్తగనే పుట్టిందా?
పండ్ల గట్టి దనం పోయినంక సకినాల్ కొర్కస్తదా?
లంచగొండితనం గల్ల మారాజులు గూడ నీతుల్ వల్క
వట్రి.ఔ గని..ఒంటరితనం ఎవ్వలకు మంచిదిగాదు.
తుంటరితనం గూడ.తెంపరితనం అవసరమే మరి!
పిరికితనం పనికిరాదు.నారాత తప్పైతె ఒప్పుకుంట.
అండ్ల చిన్నతనం ఏమున్నది?కిరీటాల్ పడిపోతయా?
బుజకీర్తుల్ ఊడుతయాకండ్లమంటతనం కొందరికి ఎందుకుంటదో
నాకర్తమే గాదిప్పటికి.కన్నెర్రతనం ఏం
జేస్తదికల్పుగోలుతనం పుట్టుగునం కొందరికి.






కుళ్ళుమోత్తనం చెడ్డగునం.దుడుకుతనం మంచి
గునమా మరి!అర్కీజ్ కాదు.వాని జడ్డుతనం పాడు
గాను!మన్ను దిన్ న్ న్న పాము.అగో నీ టెంపర్ తనం
ఏంది?ఏ..గింతగనం రాస్తరా,ఏమో బాగ శానతనం,
మూర్కపుతనం అని తిట్టుకుంటున్నరేమో మరి!
జం..ఇదో సరదా ఆట.ఆడుకోండి హాయిగా

- డా. నలిమెల భాస్కర్, 25-08-2022 (a)

# మునుగోడులో టిఆర్ఎస్ అధికార దుర్వినియోగం

## బిజెపి నేతలపై కేసులతో బెదిరింపులు

## ప్రత్యేక అధికారిని నియమించాలన్న ఇంద్రసేనారెడ్డి



**హైదరాబాద్,అక్టోబరు 4:** మునుగోడులో బీజేపీ నేతలపై అక్రమకేసులు పెడుతున్నారని.. బీజేపీలో చేరిన వారిని కూడా భయపెడుతున్నారని బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి ఆరోపించారు. భయాందోళనలకు గురిచేయడం ద్వారా టిఆర్ఎస్ రాజకీయంగా పైచేయి సాధించాలని చూస్తోందని ఆయన మండిపడ్డారు. దుబ్బాక, హుజూరాబాద్ ఉపఎన్నికలకు నియమించినట్లు మునుగోడుకు కూడా ప్రత్యేక అధికారిని నియమించాలని కేంద్రాన్ని ఆయన కోరారు. మునుగోడులో మద్యం ఏరులై పారుతుందని.. అంబులెన్స్ వాహనాలను కూడా చెక్ చేయాలన్నారు. ఫ్రీ అండ్ ఫెయిర్ గా ఉపఎన్నిక జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కొత్త ఓటర్ నమోదు చేసుకోవడం కుదరదని.. ఎలక్షన్ నోటిఫికేషన్‌కు వారం రోజుల ముందు నుంచే ఓటర్ నమోదుకు అనుమతి ఉండదని ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ నెల 8న ఫైనల్ ఓటర్ లిస్ట్ ఇస్తామని చెప్పారన్న ఆయన.. గతంలో ఉన్న ఓటర్ల వివరాలను ఆర్టీఐ ద్వారా సేకరించినట్లు తెలిపారు. ఒకవేళ ఓటర్ లిస్ట్‌లో తేడాలు ఉంటే ఎంతవరకైనా వెళ్తామని స్పష్టం చేశారు.

# శమయతే పాపం. . . శమీ వృక్ష ప్రత్యేకత

## చెడుపై విజయమే విజయ దశమి

శమీ శమయతే పాపం, శమీ శత్రు వినాశినీ, అర్జునస్య ధనుర్ధారీ, రామస్య ప్రియదర్శినీ, ' ...భారత, రామాయణాది పౌరాణిక గాధలలో శమీ వృక్షానికి విశేష ప్రాధాన్యత కల్పించ బడింది. శమీకే "అపరాజిత "అనిపేరు. అంటే ఓటమి నెరుగని మాతయని అర్థం. అమెయే విజయ, నామాంకితయైన జగజ్జనని, అపరాజితా దేవి. విజయానికి అధిదేవత.



శరన్నవరా త్రి వేడుకలలో భాగంగా, దుర్గా మాతను తొ మ్మిది రోజులుగా కొలిచి నట్లయితే సర్వ శక్తులు సమకూరి, విజయ దశమినాడు విజయం చేకూర గలదని భక్తుల, ఆధ్యాత్మిక కార్యానురక్తుల ప్రగాఢ విశ్వాసం. అందులకై దసరా నవరాత్రి ఉత్సవాలలో ముగింపుగా విజయ దశమి పర్వ దినాన శమీ (జమ్మి) వృక్షాన్ని పూజించి, సర్వాభీష్ట నిద్దికై ప్రార్థించడం ప్రాచీన కాలంనుండి అనుసరిస్తున్న సత్సాంప్రదాయం. పూర్వకాలంలో రాజులు తమ విజయ యాత్ర సన్నాహక కార్యక్రమాలుగా ' ' అగ్నిపూజ, గుర్రాలు , ఏనుగులు "మొదలైన వాటికి కొన్ని అర్చనలు చేయడాన్ని ఆచరించారు. దానిలో భాగంగానే శమీవృక్ష పూజ చేసి, యుద్ధానికి వెళ్ళేవారు. సంబంధిత కొన్ని విశేషాలను కాళిదాసు రఘువంశ మహా కావ్యమందు నాలుగవ సర్గలో సూచించారు. యజ్ఞ యాగాదులలో ఉపయుక్త శ్రౌతాగ్నిని మధించుటకై , జమ్మి కొమ్మ అవసరమైంది. అరనులలో ఆడుగు కర్ర జమ్మికర్ర. పై కర్ర రావి కర్ర వాడతారు. జమ్మిని స్త్రీ లింగం గా, రావిని పుం లింగంగా ( శమింతా, అశ్వత్థ:) అని ఆర్యులు పేర్కొన్నారు. అగ్ని శమీ గర్భాన కలదని ( శమీ గర్భా దగ్నిం మంద తి) అని శ్రుతి వచనం, కనుకనే శమీ పూజకు ప్రాధాన్యత ఏర్పడింది.



విజయ దశమి నాడు శమీవృక్షాన్ని పూజించే క్రమంలో రామార్జున గాధలను స్మరించే సంప్రదాయం ఉంది. రాముడు , రావణునిపై విజయం సాధించిన దినంగా , పాండవులు వనవాసం వెళుతూ, శమీవృక్షం పైనుండి తమ ఆయుధాలను తిరిగి పొంది కౌరవులను జయించిన దినంగా విజయ దశమికి ప్రత్యేకత ఉంది. అర్జుననితో కూడిన పాండవులు అజ్ఞాత వాసం వెళ్ళే సమయాన తమ అస్త్ర శస్త్రాలను శమీ వృక్షంపై నిక్షేపించినట్లు భారత కథనం. శమీవృక్షం లేదా జమ్మి చెట్టు లను మాగ్నోలియో పైటా తరగతికి, ప్రోసో పిస్ జాతికి , ఫాబేసి కుటుంబానికి చెందినది. దీని శా స్త్రీయ నామం ప్రోసోపిస్ సైసిజెరా. వైదిక భాషలో "ఆరణి" అని పిలుస్తారు. అగ్నిని ఉద్భవిం చేందుకు కాష్టాంతరంచే మధింప యోగ్యమైన దారువు అని "ఆరణి" ' అర్థం. జమ్మి ఆకుల పసరు తీసి, పుళ్లకు రాస్తే కుష్టు వ్యాధి నశిస్తుందని, జమ్మి పూలను చక్కెరతో కలిపి సేవించడం వల్ల గర్భ స్రావం కాకుండా నిరోధించ బడుతుందని , జమ్మి చెట్టు బెరడు దగ్గు ఆస్తమా వ్యాధులకు ఔషధంగా పని చేస్తుందని ఆయుర్వేద వైద్యులు చెపుతారు. విజయ దశమి సాయంత్రం శమీవృక్షం వద్ద ఆపరా జితను పూజించి "శమీ శమయతే పాపం శమీ లోహిత కంటకా, ధారిణ్య అర్జున బాణానాం రామస్య ప్రియ వాదినీ , కరిష్యమాణ యాత్రాయాం యథా కాలం సుఖం మయా , తత్ర నిర్విఘ్న కర్తీత్వం భవ శ్రీరామ పూజితే," అని చిట్టీలపై రాని జమ్మి చెట్టు కొమ్మలకు తగిలిస్తే, దీని వల్ల అమ్మవారి కృపతో పాటు శని దోష నివారణ కాగలదని విశ్వాసం. మహారాష్ట్రులు శమీ వృక్షానికి తోడు పలాశ (మోదుగ) పత్ర పూజా చేస్తారు. హిందువుల శుభాశుభ కర్మలలో మోదుగ ప్రమేయం అధికం. ఉపనయనాలో వటువులు భిక్షా సమయాన ధరించేది పలాశ దండం, కాశీకి వెళ్ళి వచ్చిన నైష్టీకులు మోదుగ ఆకుల విస్తళ్ళలో నే భోజనం చేసే వారు. పలా శప త్రాలను పోలిన బంగారు చిన్నచిన్న ఆకులను చేయించి , దేవు శృకు , స్నేహితులకు , బంధువులకు ఇవ్వడం విజయ దశమినాటి మహా రాష్ట్ర ప్రజల ఆచారం.



-ఆర్కె సంగనభట్ల
9440595494

**చెడుపై విజయమే విజయ దశమి**

నవరాత్రి పదంలో నవ శబ్దం తొమ్మిది సంఖ్యను సూచిస్తుంది. నవరాత్రులను నవ అహెూరాత్రాలు అని ధార్మిక గ్రంధాలు వివరిస్తున్నాయి. అంటే తొమ్మిది పగళ్ళు, తొమ్మిది రాత్రులు నిర్వర్తించే దేవి పూజకు ఒక ప్రత్యక విధానం ఉంది. ఆశ్వయుజ శుక్ల పక్ష పాడ్యమి తిథి నుండి పూర్ణిమ వరకు తొమ్మిది రాత్రులు తొమ్మిది పగళ్ళు అమ్మవారిని పూజించడం ప్రశస్తంగా చెప్పబడింది. దీనినే 'శరన్నవరాత్రులు' లేదా 'దేవి నవరాత్రులు అంటారు.

నవ రాత్రి వాస్తవానికి ఋతువుల సంధికాలం. అందుచేత సృష్టికి కారణమైన మహా మాయ తీవ్రవేగం కలిగి ఉంటుంది. పూజాదుల చేత ఆమెను ఆహ్వానించటం సులభ సాధ్యం. తొమ్మిది రోజులు నవ దుర్గలను నిష్ఠగా ఉపాసించే ఆరాధకులకు దేవి అనుగ్రహం లభిస్తుంది. నవ రాత్రులలో రాహుకాల వేళ రాహుకాల దీపం వెలిగించాలి. రాహు ప్రతికూల ప్రభావం తగ్గి, దోష నివారణ జరుగుతుంది. దేవి అర్చనలో లలితా సహస్రనామాలు, దుర్గాసప్తశతి పారాయణ చేసే భక్తుల కోరికలు నెరవేరుతాయి. రోగ పీడలతో బాధపడే వారు, జాతకంలో అపమృత్యు దోషం ఉన్నవారు ఈ తొమ్మిది రోజులు నియమం తప్పకుండా దేవి ఆరాధన చేయడం శుభకరం.

సాధారణంగా విజయ దశమి నాడు శ్రవణ నక్షత్రం ఉంటుంది. నక్షత్ర మండలంలో శ్రవణ నక్షత్రం చెవి ఆకారంలో ఉంటుంది. అందుకే ఈ రోజు ఏదైనా కొత్త విద్యలు నేర్చుకోవాలనుకొనేవారు ఈ రోజు ప్రారంభిస్తే విశేషంగా లాభిస్తుంది. పరమ శివునికి జగన్మాత దుర్గాదేవికి, సిద్ది ప్రదాత గణపతికి శమీ పత్రి సమర్పించే ఆచారం అనాదిగా వస్తోంది.

పూర్వం జమ్మి చెట్టు కాడల రాపిడి ద్వారా సృష్టించిన అగ్నితోనే యజ్ఞ యాగాదుల క్రతువులు నిర్వహించేవారు. ఇవాల్టికి దేశంలోని వివిధ ప్రాంతాల్లో శమీ వృక్షంలో అగ్ని ఉంటుందనే విశ్వాసం దృడపడింది. అగ్ని వీర్యమే సువర్ణం కనుక జమ్మి బంగారం కురిపించే చెట్టుగా పూజార్హత పొందింది. ఈ రోజే శ్రీ రాముడు రావణునిపై విజయం సాధించాడు. విజయదశమి రోజునే శమీ పూజ కుడా నిర్వహిస్తారు.

# దసరా ఉత్సవాలు విభిన్నం - ఒక్కోచోట ఒక్కో రకంగా పూజలు

**హైదరాబాద్,అక్టోబర్4:** దసరా ఉత్సవాలను దేశమంతా వివిధ రూపాలలో జరపుకుంటారు. మైసూరు, కలకత్తా, ఒడిషా, తెలంగాణా, విజయవాడ, ఖానాపూర్లలో ఒక్కో చోట ఒక్కో విధంగా జరుపుకుంటారు. ఇవే కాక ఊరి ఊరికీ కొన్ని ప్రత్యేక ఉత్సవాలు జరుపుకుంటారు. ఖానాపూర్, ఒంగోలులో కళారాలు రూపంలో అమ్మవారిని ఆరాధించి చివరి రోజున ఉత్సవంగా అమ్మవారు వెళ్ళి రాక్షససంహారం చేసే ఘట్టాన్ని ప్రదర్శిస్తారు. మైసూరు మహారాజు పాలన కాలం నుండి వైభవంగా దసరా ఉత్సవాలను జరపటం ఆనవాయితీ. మహారాజు వారి కులదైవం అయిన



చాముండేశ్వరీ దేవిని ఆరాధించి ఏనుగులపై ఊరేగింపుగా రావడం అలవాటు. ఆ సమయంలో వీధులలో కోలాహలంగా చేసే అనేక కళా ప్రదర్శనలు చూడటానికి దేశం నలుమూలల నుండి ప్రజలు వస్తుంటారు. ఆ సమయంలో రాజభవనం ప్రత్యేకంగా అలంకరించ బడుతుంది. ఆ సమయంలో ఫ్లోటింగ్ కారు ఉత్సవాలు ప్రాధాన్యత సంతరించుకున్నవే. ఏనుగుల అలంకరణా ప్రత్యేకమే. రాజుగారి ఆయుధ పూజ వైభవంగా జరుగుతుంది. దసరాను దుర్గాపూజ పర్వదినంగా బెంగాలీయులు జరుపుకుంటారు. సప్తమి, అష్టమి, నవమి తిథులలో దుర్గామాతకు పూజ చేసి తొమ్మిదవ రోజున కాళికామాతను దర్శిస్తారు. ఆ రోజు కాళీమాతను లక్షలమందిని దర్శించడం విశేషం. తొమ్మిది రోజులూ రాష్ట్రమంతా హరికథలు, పురాణ శ్రవణం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. చివరి రోజున దుర్గామాతను హుగ్లీ నదిలో నిమజ్జనం చేస్తారు. ఆరోజున నదీతీరంలో కుమారీ పూజలు చేయడం బెంగాలీల ప్రత్యేకత. డిషా పౌరులు దసరా సమయంలో దుర్గామాతను ఆరాధిస్తారు. కటక్ కళాకారులు రూపొందించిన దుర్గామాత విగ్రహాలను వీధివీధిలో ప్రతిష్ఠిస్తారు. స్త్రీలు మానికలో వడ్లు నింపి లక్ష్మీ దేవిగా భావించి పూజలు నిర్వహిస్తారు. మార్గశిర మాసంలో కూడా ఈ చిహ్నంతో వారు లక్ష్మీదేవి ఆరాధించడం సంప్రదాయం. దీనిని వారు మాన బాన అంటారు. ఒడిషా ప్రజలు విజయదశమి నాడు విజయదుర్గను ఆరాధిస్తే అన్నిటా విజయం సిద్ధిస్తుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. చివరి రోజున 15 అడుగుల రావణ విగ్రహాన్ని బాణసంచాతో తయారు చేసి మైదానంలో కాలుస్తారు. ఈ రావణ కాష్టం చూడటానికి ప్రజల తండోపతండాలుగా వస్తారు.

# ఉత్తర కొరియా కవ్వింపు చర్యలు

## మరోమారు బాలిస్టిక్ క్షిపణిన పరీక్ష

## ధృవీకరించిన జపాన్‌కోస్ట్ గార్డ్

**సియోల్,అక్టోబరు 4(ప్రజామంటలు):** ఉత్తర కొరియా మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. ఆ దేశం మరోసారి బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిందని మంగళవారం దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఉత్తర కొరియా తూర్పు వైపున జపాన్ గగనతలం మీదుగా గుర్తు తెలియని బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాప్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, జపాన్ కోస్ట్‌గార్డ్ సైతం ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం చేపట్టినట్లు ధ్రువీకరించింది. ఈ క్రమంలో అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించింది. సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని ప్రజలకు సూచించింది. ఉత్తర కొరియా మిస్సైల్ ప్రయోగంపై జపాన్ ప్రధాని కిషిదా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. అణ్వాయుధాలు కలిగి ఉన్న ఉత్తర కొరియా ఈ ఏడాది రికార్డు స్థాయిలో పరీక్షలు నిర్వహించింది. గతవారం నాలుగుసార్లు స్వల్ప శ్రేణి బాలిస్టిక్ మిస్సైల్‌ను పరీక్షించింది. దక్షిణ కొరియా, అమెరికా, జపాన్‌తో కలిసి సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహించడంతోపాటు ఆ దేశంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ పర్యటించడంతో ఆగ్రహానికి గురైన ఉత్తర కొరియా వరుసగా క్షిపణులను పరీక్షిస్తున్నది.

అయితే, ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ మరో అను పరీక్షకు సిద్ధమవుతున్నారని దక్షిణ కొరియా, అమెరికా వర్గాలు గత కొద్ది నెలలుగా హెచ్చరిస్తున్నాయి. అక్టోబర్ 16న జరుగబోయే చైనా పార్టీ కాంగ్రెస్ తర్వాత జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# కెసిఆర్ ప్రధాని కావాలట

## అందుకోసం కోళ్లు,మందు పంపిణీ

## వరంగల్ నేత తీరుపై సర్వత్రావిమర్శలు

**వరంగల్,అక్టోబర్4(ప్రజామంటలు):** కేసీఆర్ ప్రధాని కావాలని.. దసరా కానుకగా హమాలీలకు అధికార పార్టీకి చెందిన నేత మందు, కోళ్లను పంపిణీ చేశారు. సుమారు 200 మందికి ఇవి పంపిణీ చేశారు. అధికార పార్టీలో ఉంటూ మద్యం పంపిణీ చేయడం ఏంటని అనేక విమర్శలు వస్తున్నాయి. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రధాని కావాలంటూ తెరాస నాయకులు మద్యం.. కోళ్ల పంపిణీ చేసిన ఘటన వివాదాస్పదంగా మారింది. వరంగల్ చౌరస్తాలో అధికార పార్టీకి చెందిన రాజనాల శ్రీహరి హమాలీ(కూలీలు)లకు మద్యం బాటిళ్లతో పాటు కోళ్లను పంపిణీ చేశారు. సుమారు 200 మంది హమాలీ కార్మికులకు పంపిణీ చేశారు.


అధికార పార్టీలో ఉంటూ మద్యం పంపిణీ చేయడం అనేక విమర్శలకు దారితీస్తోంది.దసరా కానుకగా హమాలీలకు మద్యం, కోళ్లు పంచడంపై కొంతమంది కావాలనే తప్పు పడుతున్నారని తెరాస నేత రాజనాల శ్రీహరి వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ పార్టీ ప్రకటించడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ రాజకీయాలలో తనకంటూ ప్రత్యేకముద్ర వేసుకుంటారని జోస్యం చెప్పారు.

# 6న అలయ్ బలయ్ కార్యక్రమం

## ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ వేదికగా కార్యక్రమం

**హైదరాబాద్,అక్టోబర్4(ప్రజామంటలు):** దసరా సందర్భంగా ఏటా నిర్వహించే 6న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 6న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్



ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి తెలిపారు. దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి మెగాస్టార్ చిరంజీవి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. 17 ఏండ్లుగా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈసారి చిరంజీవితో పాటు, ఏపీ, హర్యానా, కేరళ గవర్నర్లు, కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ రాబోతున్నారని తెలిపారు. పంజాబీ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. హర్యానా గవర్నర్‌గా ఉన్న బండారు దత్తాత్రేయ అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఇంతకాలం నిర్వహిస్తూవచ్చారు. ఇప్పుడు ఆయన కూతురు విజయలక్ష్మి ఆ బాధ్యతలు తీసుకున్నారు. అయితే ఏటా జల విహార్‌లో దీనిని నిర్వహించేవారు. ఇప్పుడు వేదికమారింది.

# ముంబైలో భారీగా కొకైన్ పట్టివేత

**ముంబై,అక్టోబర్4(ప్రజామంటలు):** దేశ ఆర్థిక రాజధాని ముంబై మహా నగరంలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు పెద్ద ఎత్తున డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అడిస్ అబాబా నుంచి ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ విమానం ఈటీ-610లో వచ్చిన ఓ ప్రయాణికుడి నుంచి రూ.9.8కోట్ల విలువైన 980 గ్రాముల కొకైన్‌ను సోమవారం స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అధికారులు తెలిపారు. లోదుస్తులో దాచి డ్రగ్స్‌ను తరలిస్తుండగా.. పట్టుకున్నట్లు పేర్కొన్నారు. సదరు వ్యక్తిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

# బెంగాల్లో దసరా ఉత్సవాలకు బ్రిటిషర్ల ప్రోత్సాహం

## ఆయుధంగా వాడుకున్న రాబర్ట్ క్లైవ్

**కోల్‌కతా,అక్టోబర్4(ప్రజామంటలు):** 1757లో జరిగిన ప్లాసీ యుద్ధంలో రాబర్ట్ క్లైవ్ సారథ్యంలోని ఈస్టిండియా కంపెనీ సేన బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను ఓడించి బెంగాల్‌పై పట్టు సంపాదించింది. భారత్‌లో తొలి విజయానికి ప్రతీకగా దుర్గామాతకు పూజచేసి విజయోత్సవం జరుపుకున్న ఈ ఉత్సవాలు క్రమంగా జాతీయోద్యమానికి ఊతమయ్యాయి.



అంతకుముందు ఇళ్లకే పరిమితమైన ఈ దసరా నవరాత్రులు క్రమంగా సామాజిక రూపం దాల్చటం కీలక పరిణామం. ఈస్టిండియా రాకతో బెంగాల్‌లో కీలకభూమిక పోషించిన జమీందార్లు, సంపన్నులు తమ ఆధిపత్యాన్ని, ప్రభుత్వంలో పట్టును, దర్పాన్ని చాటడానికి ఈ ఉత్సవాలను వేదికలుగా చేసుకున్నారు. తమ అధికారానికి కూడా ఈ ఉత్సవాలు దోహదం చేస్తుండటంతో ఈస్టిండియా కంపెనీ అధికారులూ ప్రోత్సహించారు. గవర్నర్ జనరల్ లార్డ్ వెస్లీ కాళీమాతకు గౌరవ ప్రదంగా తొమ్మిది తుపాకుల శాల్యూట్‌ను ప్రవేశపెట్టారు. అలా జమీందార్ల పర్యవేక్షణలో సాగిన దుర్గా పూజ జాతీయోద్యమం ప్రభావంతో సామాన్య ప్రజల ఉద్యమంగా మారింది. 1919లో జమీందార్లకు సంబంధం లేకుండా సామాన్య ప్రజానీకం దుర్గాపూజ నిర్వహించింది. దీన్ని బరోయారి (12 మందితో చేసిన) పూజ అంటారు. బాగ్‌బజార్‌లో సర్వజనపూజ మొదలైంది. వీటిలో క్రమంగా జాతీయోద్యమ నాయకులు, విప్లవనాయకులు కూడా ప్రవేశించారు. 1930లో కోల్‌కతా మేయర్‌గా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ సర్వజన పూజను ముందుండి నడిపించారు. జాతీయోద్యమ ప్రచారానికి, స్వదేశీ వస్తువుల ప్రోత్సాహానికి ఈ ఉత్సవాలు వేదికగా మారాయి.

# ముస్లిములు పూజించే జమ్మిచెట్టు

ముస్లింల ఆధీనంలో ఉన్న బహ్రెయిన్ దేశంలోని భయంకరమైన ఎడారిలో ఒక జమ్మి చెట్టు ఉంది. ప్రపంచవ్యాప్తంగా దీనిని చూడడానికి ప్రతీ ఏడాది దాదాపు 50 వేల మంది పర్యాటకులు వస్తున్నారు.

దీని వయసు 400 ఏళ్ల పైమాటే. ఏ ప్రాణీ బ్రతికే అవకాశంలేని ఎడారిలో ఈ ఒక్క చెట్టే నిలిచి ఉంది. ఇది ప్రకృతిలోనే అరుదైన వింతల్లో ఒకటి. ఇది ఎలా నిలిచి ఉందో నేటికీ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారు. వారికి తెలిసిన విషయం ఒక్కటే షజరత్ అల్ హయత్ అని పిలిచే ఈ చెట్టు భూమిలో కిలోమీటర్ల కొద్దీ వేళ్లు పంపి నీరు సేకరిస్తోందని తేల్చారు. అంతేకాదు దీని ఆకులు వాతావరణంలో ఉండే కొద్ది పాటి తేమ కూడా సేకరిస్తుందని అంటున్నారు.

జమ్మి చెట్టు ఎంత దుర్భర పరిస్థితుల్లో అయినా జీవించగలదని చెప్పడానికి ఇదే సజీవతార్కాణంగా ఘోరమైన ఎడారిలో నిలిచింది.

జమ్మిచెట్టు హిందువులకే కాక మహ్మదీయులకు కూడా ప్రాణప్రదమైన చెట్టు. అరబ్బు ఎమిరేట్ల దేశానికి జమ్మిచెట్టు జాతీయ వృక్షం. రాజస్థాన్ రాష్ట్రవృక్షం కూడా జమ్మిచెట్టే.

ఆంధ్రవ్యాసుల వారిని ఒక సారి ఒకభక్తుడు జమ్మిచెట్టు గురించి ప్రశ్నించాడు. పాండవులు జమ్మిచెట్టు మీదే ఎందుకు ఆయుధాలు దాచారు? అనేక వృక్షాలు ఉన్నాయి కదా అని అడిగాడు.

దానికి వారు ఇచ్చిన సమాధానం ఇది.

జమ్మిచెట్టు వేదకాలం నాటి నుంచీ పరమ పూజ్యమైన వృక్షం. దీనికి ఉన్న ప్రాధాన్యత హిందూధర్మంలో మరో చెట్టుకులేదు. ఇందులో అగ్ని దాగి ఉందని సనాతనుల నమ్మకం. ఇది స్త్రీతత్వానికి చెందింది. రావి చెట్టు పురుషతత్వాని చెందిన అగ్నితత్వ వృక్షం. పూర్వం ఈ రెండింటినీ రాపాడించి అగ్నిని సృష్టించేవారు. వీటి పుల్లలు కూడా సమిధలుగా యజ్ఞయాగాది క్రతువులలో వాడేవారు.

రామాయణంలో కూడా శమీ వృక్షప్రస్తావన ఉంది. రాముడు కూడా అర్చించాడని కొందరు చెబుతుంటారు. పాండవులు దీన్ని ఆరాధించారనడంలో ఎటువంటి సందేహంలేదు. వీరులకు అతి ముఖ్యమైంది ప్రాణం కన్నా ఆయుధం. నిజమైన వీరుడు తన ఆయుధాన్ని వీడి ఉండడు. అలాగే నేలమీద కూడా పెట్టడు. దానికి అనేక కారణాలు ఉంటాయి. వీరుడి స్పర్శతగిలితే ఆయుధంలోకి చేతనత్వం ప్రవేశిస్తుంది. దాని వల్ల ఆ ఆయుధం మహాశక్తిమంత మవుతుంది. ఒక సారి ఆయుధాన్ని చేత పట్టాక దాన్ని ఎప్పుడూ నేల మీద పెట్టరు. అలా పెడితే ఆయుధంలో చేరిన వీరుని శక్తి భూమి లాగేసుకుంటుంది. భూమికి ఆ విధమైన ఆకర్షణ శక్తి ఉంది. కనుకనే నేటికీ ఆధునిక సైనికులు కూడా నేల మీద ఆయుధాన్ని పెట్టరు. అంతేకాదు నేల వైపు ఆయుధాన్ని చూపరు కూడా. కేవలం మహామహులు చనిపోయినప్పుడు మాత్రమే ఆయుధాన్ని నేలవైపు చూపుతారు అంతే.

ఈ నేపథ్యంలో పాండవులు వనవాసం చేసి అజ్ఞాతవాసానికి వెళ్ళే టప్పుడు తమ ఆయుధాలు ఎక్కడ ఉంచాలి అనే సంశయం కలిగింది. ఎందుకంటే అజ్ఞాతవాసంలో తమ ఆయుధాలు తమతోనే ఉంచుకుంటే వాటి కారణంగా తాము దొరికిపోయే అవకాశం ఉంది. అందులోనూ అర్జునుడు, భీముడు, ధర్మరాజు, నకులుడు, సహదేవుడి ఆయుధాలు దైవదత్తాలు. అవి చూడగానే ఇట్టే అవి భూమి మీద తయారైనవి కాదని తెలిసిపోయే అవకాశం ఉంది. కనుక తప్పని సరి పరిస్థితుల్లో వీటిని ఎక్కడైనా దాచాలి. ఎక్కడ దాచాలి అనేది ప్రశ్న వచ్చింది.

దీనికి అర్జునుడు ముందుగా సర్వేచేసి ఒక శ్మశానాన్ని నిర్ణయిస్తాడు. దాని పక్కనే ఉన్న అతిపెద్దశాఖలు ఉన్న జమ్మిచెట్టు ఎంచుకుంటాడు. దైవదత్తమైన ఆయుధాలు మోయాలంటే అది



దైవవృక్షమే అవ్వాలి. కనుక దాన్ని ఎంచుకుంటాడు. కనుక అంత మహిమ ఉన్న ఆయుధాలు మోయాలంటే తప్పనిసరిగా అది దివ్యవృక్షమే అయి ఉండాలి.

సరే ఇక్కడ మరో ప్రశ్న రావాలి. చెట్టుమీదే ఎందుకు పెట్టాలి? దీనికి కారణం ముందే చెప్పుకున్నాము. భూమి మీద ఆయుధాలు ఉంచరాదు. అంతేకాదు. అరణ్యంలో భూమి మీద ఆయుధాలు ఉంచితే పందులు పందికొక్కులు వంటివి తవ్వి వాటిని బయటకు తీసే ప్రమాదం ఉంది. వర్షం పడినప్పుడు భూమి పీల్చుకునే నీరు ఆయుధాలను ఏడాది పాటు నష్టపరచవచ్చు. కనుక భూమి మీద పెట్టలేరు, భూమి లోపలా పెట్టలేరు. కనుకనే చెట్టుపై పెట్టాల్సి వచ్చింది.

ఒక జమ్మిచెట్టులో అగ్ని తత్వం ఉండడం వలన దానికి ఆయుధాలలోని అగ్నితత్వానికి మిత్రత్వం కుదురుతుంది. జమ్మికి ఉన్న మరో ముఖ్య లక్షణం అది ఏ వాతావరణంలో అయినా తన పచ్చదనం కోల్పోదు. మిగిలిన చెట్లు అలా కాదు. వాతావరణ ప్రభావానికి త్వరగా లోనై మోడు కావడం జరుగుతుంది.

మరో ముఖ్యవిషయం ఏమిటంటే జమ్మిచెట్టు దాదాపుగా అడవుల్లో చాలా ఎత్తుగా ఉంటాయి. వాటిని ఎక్కడానికి వీలు లేకుండా ఉంటాయి. ఇది కేవలం జంతు, వృక్షశాస్త్రవేత్తలకు మాత్రమే తెలుసు. ఎందుకంటే జమ్మి చెట్టును తినని శాకాహార జంతువు చాలా అరుదు. గడ్డితినే అన్ని జంతువులు జమ్మిని తింటాయి. కనుక జమ్మిని ఏ జంతువుకా జంతువు అందినంత తినేస్తే ఎవరికీ అందనంత ఎత్తున అది పెరుగుతుంది. అంటే ఒంటెలూ జిరాఫీలు వంటివి కూడా తినేయగా వాటికి కూడా అందనంత ఎత్తుగా మాను పెరుగి అక్కడ నుంచీ పెరిగిన కొమ్మలే చెట్టుకు నిలుస్తాయి. అదే మాట అర్జునుడు కూడా అంటాడు. తాను చూసిన జమ్మిచెట్టు మానవులు, జంతువులు ఎక్కడానికి అతికష్టమైనది అని దానికి ఉన్న మరో లక్షణం చెబుతాడు

**(భీమశాఖా దురారోహా శ్మశానస్య సమీపతః).**

ఇక్కడ ఉన్న మరో విశేషం ఏమిటంటే అది అందరికీ పూజనీయమైన చెట్టే అయినా శ్మశానం పక్కనే ఉంది కనుక ఎక్కువ మంది తరచూ పూజించరు. బ్రతికి ఉన్నవాడు శ్మశానానికి వెళ్ళడానికి ఇష్టపడడు.

చచ్చినవాడు చేటు చేసే అవకాశం లేదు. ఇదికాక పల్లెకార్ల మనస్తత్వం అర్జునుడు చాలా బాగా పట్టాడు. నేటికీ వేపమొక్కలు పెరిగే దశలో ఉన్నప్పుడు దానికి ఒక చెప్పు వేళ్ళాడు దీస్తారు. చెప్పు అవమానకరమైంది. బుద్ధిఉన్న వాడు ఎవడూ ఒకడి కాలి చెప్పు వేళ్ళాడుతున్న చెట్టు కొమ్మ విరిచి నోట్లో పెట్టుకోడు. నేటికీ నిలిచి ఉన్న ఇటువంటి పౌరుషాన్ని అర్జునుడు ఆనాడు వాడాడు.

ఆయుధాలు అన్నీ ఒక శవం ఆకారంలో మూటగట్టి చెట్టుపై పెట్టించాడు. మూటలోకి నీటి చుక్క కూడా జారకుండా కట్టారు. ఎప్పుడైతే చెట్టు మీద శవం ఉందో ఆ చెట్టును ఎవరూ నరికే అవకాశంలేదు. అందులోనూ దానికి శవం నుంచీ వచ్చే వాసనలు వెదజల్లే ఏర్పాటు కూడా చేశారు. ఇది చాలదన్నట్లు అది తమ తల్లి శవం అనీ తమ ఆచారం ప్రకారం శవాన్ని చెట్టుమీద ఉంచాలని ప్రచారం చేశారు.

**(ఆబద్ధం శవమత్రేతి గంధమాఘ్రాయ పూతికం,**
**అశీతిశతవర్షేయం మాతా న ఇతి వాదినః**
**కులధర్మో?యమస్మాకం పూర్వైరాచరితో పి2చ)**

పూర్వం ప్రాణం ఉన్న మనిషికి ఇచ్చిన గౌరవం చనిపోయిన శవానికి కూడా ఇచ్చేవారు. కనుక ఎవరూ శవం ఉన్న చెట్టు మీద అనుమానం వచ్చే అవకాశం లేదు. పైగా అది జనులు తిరిగేది కాదు. వారికి కనపడే విధంగా లేదు. చాలా మరుగు ప్రదేశంలో ఉంది. అటువంటి చెట్టు మీద దివ్యమైన ఆయుధాలు ఏడాదిపాటు భరించే శక్తి ఉండి, విరిగిపోని కొమ్మల మీద నకులుడు చెట్టు ఎక్కి, ఆయుధాలు పెట్టి కట్టి వచ్చాడు

**(తాముపారుహ్య నకులో ధనూంషి నిదధత్స్వయం,**
**యత్ర చాపశ్యత స వై తిరో వర్షాణి వర్షతి!**
**తత్ర తాని దృఢైః పాశైః సుగాఢం పర్యబంధత).**

జమ్మిచెట్టే ఎంచుకోవడానికి మరో కారణం ఉత్తరాదిలో జమ్మిని కలప కోసం నరకరు. అది ప్రకృతి సహజంగా మరణించిన తరువాతే కలప సేకరిస్తారు. మరో విచిత్రమైన అంశంమేమంటే అది పొలం మధ్యలో పుట్టినా దాన్ని కదల్చరు. అలాగే పెరగనిస్తారు. నేటికీ ఆచరించే మరో విశేషం ఏమిటంటే జమ్మి కలప ఉపయోగించి మంచం తయారు చేసి దానిమీద శయనించరు.

అంతగా దాన్ని ఆరాధిస్తారు.



శ్రీకాంత శర్మ - హిందూ ధర్మ చక్రం
హైదరాబాద్.


# మహిషాసురమర్ధనిగా దుర్గమ్మ దర్శనం

## భారీగాతరలి వచ్చి దర్శించుకున్న భక్తులు

## అమ్మవారికి టిటిడి తరపున పట్టు వస్త్రాల సమర్పణ

## దుర్గమ్మ దర్శానికి పెరిగిన భవానీల తాకిడి

**విజయవాడ,అక్టోబరు 4:** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి అంకానికి చేరుకున్నాయి. రేపు మధ్యాహ్నం పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణానదిలో తెప్పోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. దసరా ఉత్సవాల్లో తొమ్మిదో రోజు మహర్నవమిని పురస్కరించు కుని దుర్గమ్మ మహిషాసురమర్ధినిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, సుమంగళ ద్రవ్యాలు సమర్పించారు. జయజయహే మహిషాసురమర్ధిని రమ్యకపర్దిని శైలసూతే' అంటూ భక్తులు బెజవాడ కనకదుర్గమ్మను ప్రార్థిస్తున్నారు. ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజున మహిషాసురమర్ధినిదేవిగా.. అష్టభుజాలతో సింహవాహిని యై.. దుష్టుడైన మహిషాసురుడిని సంహరించిన రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. లోకకంటకుడైన మహిషా సురిడిని సంహారం చేసిన మహోగ్రరూపం ఇది. సకల దేవతల శక్తులన్నీ ఈమెలో మూర్తీభవించి ఉంటాయనేది భక్తుల నమ్మకం. ఈ రూపంలో అమ్మవారిని దర్శించడం వల్ల సకలపాపాలు హరిస్తా యని భక్తుల విశ్వాసం. సాత్విక భావం ఉదయించి - సర్వదోషాలు పటాపంచలు అవుతాయని.. ధైర్యం, స్థైర్యం, విజయాలు చేకూరుతాయనే భావనతో భక్తులు భగవతిని భక్తితో కొలుస్తున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అమ్మవారిని భక్తులు దర్శించుకుంటున్నారు. సాధారణ రోజుల్లో కంటే భక్తుల రద్దీ కొంత తక్కువగా ఉన్నా- భవానీల తాకిడి పెరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఛైర్మన్ వైవీసుబ్బారెడ్డి దంపతులు, తితిదే పండితులు దుర్గమ్మకు పట్టువస్త్రాలు, ఇతర ద్రవ్యాలను సమర్పించారు. ఆలయ ఈవో భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు.. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరఫున స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం, పూజ, పండితులతో వేద ఆశీర్వచనం చేయించారు. దసరా ఉత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు దేవస్థాన యంత్రాంగం, అధికారులు మంచి ఏర్పాట్లు చేశారని తితిదే ఛైర్మన్ ప్రశంసించారు. దుర్గామల్లేశ్వరస్వామి సన్నిధికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కుమ్మరిపాలెంలోని రెండు ఎకరాల తితిదే స్థలంలో భక్తులకు వసతి సౌకర్యం నిర్మించేందుకు వచ్చే బోర్డు సమావేశంలో ఓ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇంద్రకీలాద్రి క్షేత్రపాలకునిగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని దాతల సహాయంతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. దసరా



నవరాత్రుల ముగింపు ఉత్సవాల్లో భాగంగా.. విజయదశమి రోజు సాయంత్రం ఆరు గంటలకు పవిత్ర కృష్ణానదిలో తెప్పోత్సవం జరగనుంది. కృష్ణానదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడం.. ప్రస్తుతం లక్ష క్యూసెక్కులకు మించి వరద నీరు ప్రకాశం బ్యారేజీకి వచ్చి చేరుతుండడంతో జలవిహారానికి అనుమతి నిరాకరించింది. 20 వేల క్యూసెక్కుల లోపు ఉంటే తప్ప తాము నదిలో ఉత్సవ మూర్తులతో జలవిహారానికి అనుమతించలేమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావుకు నివేదిక అందజేశారు. దుర్గాఘాట్ వద్ద నిలిపి ఉంచిన హంసవాహనంపై ఒడ్డునే ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించేందుకు సమ్మతించారు. ఇందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మహర్నవమి రోజున అమ్మవారిని దర్శించుకునేందుకు న్యాయమూర్తులు, న్యాయ వాదులు, కోర్టు సిబ్బందితోపాటు, వివిధ శాఖ ఉన్నతాధికారులు తరలివచ్చారు. మాజీ మంత్రి కొడాలి నాని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తదితరులు కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# కెసిఆర్ కుటుంబానికి ప్రజలకు మధ్య యుద్ధం

## మునుగోడుతో కెసిఆర్‌కు బుద్ధి చెబుతాం : మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**నల్లగొండ,అక్టోబరు 4(ప్రజామంటలు):** మునుగోడు ఉప ఎన్నిక కేసీఆర్ కుటుంబానికి 4 కోట్ల మంది ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధమని మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. కేసీఆర్ మాటలను జనం ఎవరూ నమ్మడం లేదని చెప్పారు. అధికారపార్టీకి బుద్ధి చెప్పేందుకు మునుగోడు ప్రజలు సరైన సమయం కోసం ఎదురుచూస్తున్నారని రోజగోపాల్ రెడ్డి అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రభుత్వం రావాలని ఆకాంక్షించారు. మునుగోడు ఉప ఎన్నిక పదవి కోసం వచ్చిన ఎన్నిక కాదని, ప్రజల తరరాత మార్చే ఎన్నిక అని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇది పార్టీల మధ్య పోరు కాదని, ఆత్మగౌరవం కోసం వచ్చిన ఎన్నిక అని చెప్పారు. ఒక కుటుంబం చేతిలో చిక్కుకున్న తెలంగాణను రక్షించేందుకు, వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు బీజేపీకి ఓటేయాలని రాజగోపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సీఎం కేసీఆర్ కు మునుగోడు ఉప ఎన్నిక భయం పట్టుకుందని బీజేపీ జాతీయకార్యవర్గ సభ్యుడు, మునుగోడు ఎన్నికల స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ వివేక్ వెంకటస్వామి



అన్నారు. అందుకే 80 మంది ఎమ్మెల్యేల ను మునుగోడుకు పంపుతున్నారని చెప్పారు. టీఆర్ఎస్ పార్టీ బలంగా ఉంటే కేసీఆర్ ఎందుకంత భయపడు తున్నారని అన్నారు. ఇంటలిజెన్స్, సర్వే రిపోర్టుల్లో ఓడిపోతామని తెలిసే ముఖ్యమంత్రి ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారని వివేక్ వెంకస్వామి చురకలంటించారు. జాతీయ పార్టీ పేరుతో కేసీఆర్ డ్రామాలాడుతున్నాడని ఆయన మండిపడ్డారు. రాజగోపాల్ రెడ్డి రాజీనామాతోనే మునుగోడులో పథకాలు అమలవుతున్నాయని, ఇక్కడ గెలుపు కోసమే కేసీఆర్ కొత్త కొత్త స్కీంలు తెస్తున్నారని అన్నారు. మునుగోడులో గెలిచేది బీజేపీయేనని సర్వేలు చెబుతున్నాయని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.మునుగోడులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని వివేక్ వెంకటస్వామి అన్నారు. నియోజకవర్గ మహిళలంతా బీజేపీ వైపే మొగ్గుచూపుతున్నారని చెప్పారు. గెలుపు కోసం స్టీరింగ్ కమిటీ సభ్యులు మండల ఇంఛార్జులతో కలిసి పని చేస్తున్నామని వివేక్ వెంటస్వామి స్పష్టం చేశారు. మునుగోడు ఉప ఎన్నిక రూపంలో వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చు కునేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.

# కెసిఆర్‌కు ప్రజల తిరుగుబాటు భయం

## అందుకే కొత్త డ్రామాలకు తెరలేపారు

## బిజెపి నేత,మాజీ ఎంపి రవీంద్రనాయక్ విమర్శలు

**హైదరాబాద్,అక్టోబరు (ప్రజామంటలు):** ప్రజలు తిరుగుబాటు చేస్తారనే సీఎం కేసీఆర్ కొత్త డ్రామాకు తెరలేపారని బీజేపీ నేత రవీంద్రనాయక్ విమర్శించారు. మంగళవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఏ నేతా కేసీఆర్‌ను నమ్మడంలేదన్నారు. తాజాగా బీఆర్ఎస్ పేరుతో కొత్త నాటకం ప్రారంభించారని ఆరోపించారు. ఔట్ డేటెడ్ నేతలను పట్టుకుని తిరిగే ప్రయత్నం చేస్తున్నారని, ఎన్నికలు, ఉప ఎన్నికల కోసమే ముఖ్యమంత్రి స్కీంలు ప్రకటిస్తారని విమర్శించారు. గత ఎనిమిదేళ్ళుగా గిరిజనులకు ఎంత నిధులు ఖర్చు చేశారని ప్రశ్నించారు. తను ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకు కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారన్నారు. రిజర్వేషన్‌ల పెంపుపై టీఆర్ఎస్ గిరిజన మహిళా ఎంపీ ఎన్ని సార్లు మాట్లాడారని రవీంద్రనాయక్ ప్రశ్నించారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధికి ఎన్ని పథకాలు ఉన్నాయో టీఆర్ఎస్ గిరిజన ఎంపీ, మంత్రులకు తెలుసా? అన్నారు. గిరిజనుల కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులు వినియోగించక పోవడంతో అవి వెనక్కి పోయాయన్నారు. గిరిజన బంధుకు నిధులు కేటాయించారా? ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. గిరిజన ఇంటికి రూ. 10 లక్షలు ఇచ్చిన తరువాతే ఉప ఎన్నిక ప్రచారానికి రావాలన్నారు. తెలంగాణ గురించి పోరాడిన కుటుంబాలను సీఎం కేసీఆర్ ఏనాడైనా కలిశారా అని రవీంద్రనాయక్ ప్రశ్నించారు.

# ఒక్క బిజెపి నేతనైనా లాక్కోగలరా..?

## కెసిఆర్ జాతీయపార్టీపై సత్యాకుమార్ వ్యాఖ్యలు

**విజయవాడ,అక్టోబరు 4(ప్రజామంటలు):** తెలంగాణ సీఎం కేసీఆర్‌కు (బీజేపీ జాతీయ కార్యదర్శి సత్య కుమార్ సవాల్ విసి రారు. తమ పార్టీ నుంచి ఏ ఒక్కరిని బీఆర్ఎస్ లోకి లాక్కోగలిగినా ముక్కు నేలకు రాస్తానన్నారు. కేసీఆర్ జాతీయ పార్టీ ఏర్పాటుపై స్పందిస్తూ సత్య కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో ఏ ఒక్క బీజేపీ కార్యకర్తనన్నా మీరు పెట్టబోతున్న పార్టీలోకి లాక్కోగలిగితే ముక్కు నేలకు రాస్తా అని సత్య కుమార్ ట్విటర్ వేదికగా తెలంగాణ సీఎం కేసీఆర్‌కు సవాల్ విసిరారు. మీరు పుట్టిన కాంగ్రెస్ , పెరిగిన టీడీపీ తోడు దొంగ వైసీపీ తో ట్రై చేసుకోండి ఒకరో ఇద్దరో తలమాసినోళ్లు దొరక్కపోరు అంటూ ట్వీట్ చేశారు.

# మార్కెట్లో దసరా జోష్

## లాభాల్లో ముగిసిన స్టాక్స్

**ముంబై,అక్టోబరు 4(ప్రజామంటలు):** స్టాక్ మార్కెట్లు దూసుకుపోయాయి. అన్నీ సానుకూల సంకేతాలే ఉండటంతో భారీ లాభాలు మూటగట్టుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లు లాభాల్లో ఉండటం, ఫారిన్ ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపడం, గత కొన్ని రోజులుగా తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్న రూపాయి పుంజుకోవడం తదితర అంశాలు మార్కెట్ లో జోష్ నింపాయి. అమెరికా మానుఫ్యాక్చరింగ్ పీఎంఐ తగ్గడంతో యూఎస్ ఫెడ్ రిజర్వ్ మరోసారి వడ్డీ రేట్లు పెంచకపోవచ్చన్న అంచనా కూడా బుల్ రన్‌కు కారణమైంది. ఉదయం 57,506.65 పాయింట్ల వద్ద ప్రారంభమైన మార్కెట్ లో ఆరంభ స్థాయే ఇవాల్టి కనిష్ఠ స్థాయి. ఇంట్రాడే ట్రేడింగ్ లో 58,099.94పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. మార్కెట్ ముగిసే సమయానికి 1277పాయింట్ల లాభంతో 58,065 పాయింట్ల వద్ద క్లోజయింది. ఇండస్ ఇండ్ బ్యాంక్, బజాజ్ ÷నాన్స్, టీసీఎస్, హెచ్ డీఎఫ్ సీ, టాటా స్టీల్, విప్రో, యాక్సిస్ బ్యాంక్, ఐటీసీ షేర్లు భారీగా లాభపడ్డాయి. నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ సూచీ నిఫ్టీ సెప్టెంబర్ 23 తర్వాత మళ్లీ 17,200 మార్కు దాటింది. 387 పాయింట్ల ప్రాఫిట్ తో 17,274పాయింట్ల వద్ద ముగిసింది.

## రెయిన్ బో యూత్ ప్రారంభోత్సవం

**తరిగొప్పుల అక్టోబర్ 04 (ప్రజామంటలు):** రెయిన్ బో యూత్ ప్రారంభోత్సవం యూత్ అధ్యక్షుడు జొన్నగొని రాజు గౌడ్ ఆధ్వర్యంలో అక్కరాజు పల్లి గ్రామంలో



ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్, జొన్నగొని సుదర్శన్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి రెయిన్ బో యూత్ గ్రామంలోని ప్రజలకు అండగా నిలుస్తూ గ్రామ అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తున్నారని తెలిపారు సభ్యులకి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం యూత్ సభ్యులను శాలువాతో సన్మా నిచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు రాజు, రవి, అనూప్, హరి ప్రసాద్, హరి, సురేష్, అక్తర్, శ్రీనివాస్, మాల మహానాడు కార్యదర్శి బైరి రమేష్, మాజీ ఎంపీటీసీ జొన్నగొని కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇంట్లోకి చొరబడిన సీఐడీ సీఐపై కేసు ఫిర్యాదు చేసిన మరో సీఐ

**హన్మకొండ 04 ( ప్రజామంటలు) :** వరంగల్ సీఐడీ విభాగంలో పనిచేస్తున్న ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్పై సుబేదారి పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ విషయం కమిషనరేట్లో సం చలనం కలిగించింది. సుబేదారి సీఐ షుకుర్ తెలిపిన వివరాల ప్రకారం.. సీఐడీలో పనిచే స్తున్న ఓ మహిళా సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమ కొండ రాంనగర్ లో ఉంటోంది. ఆమె భర్త రవికుమార్ మహబూబాబాద్ రూరల్ ఇన్స్పె క్టర్ గా పనిచేస్తున్నారు. సోమవారం మధ్యా హ్నం వరంగల్ సీఐడీ ఇన్స్పెక్టర్





బాల రవి.. రాంనగర్ లోని మహిళా ఇన్స్పెక్టర్ ఇంటికి ఒం టరిగా ఉన్న సమయంలో వెళ్లాడు. ఆమె భర్త రవికుమార్ తన ఇంటికి వచ్చేసరికి ఇంట్లో ఉన్న బాల రవిని చూసి ఎందుకు వచ్చావని ప్రశ్నించాడు. బాల రవి తిరిగి రవికుమార్ను బెదిరించాడు. దీంతో తాను లేని సమయం లో, భార్య ఒంటరిగా ఉన్నప్పుడు ఇంటికి వచ్చిన సీఐడీ ఇన్స్పెక్టర్ బాల రవిపై కేసు నమోదు చేయాలని సుబేదారి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో బాల రవిపై ఐపీసీ 448, 506 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నట్లు సీఐ తెలిపారు. ఈ విషయం పోలీస్ ఖలో పెద్దఎత్తున చర్చనీయాంశమైంది.

## మహిషాసురుని స్థానంలో మహాత్మాగాంధీని పోలిన బొమ్మ ఏర్పాటు చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**జనగామ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** కోల్ కతా లోని రూబీ క్రాసింగ్ వద్ద అఖిల భారత హిందూ మహాసభ ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద మహిషాసురుని స్థానంలో మహాత్మాగాంధీ పోలిన బొమ్మను ఏర్పాటు చేయడాన్ని జనగామ వైశ్యుల



తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు బిజ్జాల నవీన్ కుమార్ గుప్త అన్నారు. మంగళవారం గాంధీ చౌరస్తాలో మహాత్మా గాంధీ విగ్రహానికి జనగామ జిల్లా మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ భారత జాతిపిత మహాత్మా గాంధీని అసభ్యంగా చిత్రీకరించి అవమానపరుస్తున్నారని, ప్రభుత్వాలు వెంటనే కఠినంగా శిక్షించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు మహంకాళి హరిచంద్ర గుప్తా, ఆవొపా జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్, జనగామ ఆర్యవైశ్య పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, రాముని శివుడు, గట్టు అమర్నాథ్, గట్టు శ్రీనివాస్, గట్టు రాధాకృష్ణ, ఎర్రం ప్రసాద్, పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేసిన హుజురాబాద్ చైర్ పర్సన్

**హుజూరాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** బెంగాల్లో మహాత్మునికి జరిగిన ఘోర అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తూ హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక



శ్రీనివాస్ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి పాదాల చెంత గాంధీజీని అసురునిగా అఖిల భారత హిందూ మహాసభ వారు చిత్రికరించి పెట్టడం నిజంగా బాధాకరం అని ఈ చర్యను నిరసిస్తూ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణంలో ఉన్న గాంధీ విగ్రహానికి పాలా అభిషేకం చేయడం జరిగింది. తదుపరి మార్కెట్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మంద కృష్ణకు చెందిన భూమి కబ్జాపై ఎమ్మెల్యే ఆరూరి స్పందించాలి

- 121 సి నెంబర్ భూ అక్రమణ తేల్చాలి
- సిపిఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా డిమాండ్

**వరంగల్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** వరంగల్ నగర పరిసర ప్రాంతాల్లోని విలువైన పేదల భూములను కబ్జాలు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బినామీలపై చర్యలు తీసుకోవాలని, వారు చేస్తున్న భూముల ఆక్రమణ, దందాలపై విచారణ జరిపించాలని సిపిఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా డిమాండ్ చేశారు. హంటర్ రోడ్డులో న్యూ శాయంపేట సర్వేనెంబర్ 121 సీలో గల భూమి వద్ద సామాజిక ఉద్యమ నేత మంద కృష్ణను రాష్ట్ర కమిటీ ప్రతినిధి బృందం కలిసింది. రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజాతో పాటు రాష్ట్ర కమిటీ సభ్యులు మారపెల్లి మల్లేష్, హన్మకొండ జిల్లా కార్యదర్శి సూదమల్ల భాస్కర్ లు కృష్ణ మాదిగను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆరూరి రమేష్ భూ కబ్జా విషయంపై బహిరంగ చర్చకు రావాలని, సర్వేనెంబర్ 121 సీలోని భూ అక్రమణపై తేల్చాలని డిమాండ్ చేశారు. సామాజిక ఉద్యమ నేత మందకృష్ణకు చెందిన భూమినే కబ్జా చేశారంటే పేదల భూముల పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవచ్చని, న్యూ శాయంపేట్ సర్వే నెంబర్ 121 సిలో మంద కృష్ణమాదిగ తాత, తండ్రుల నుండి వారసత్వంగా పొందిన 14 గుంటల భూమిని గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి పేరున రికార్డు అయిందని, వరంగల్ డిసిసిబి డైరెక్టర్ అయిన గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే అరూరి రమేష్ బినామీ అని తెలిపారు. మరొకటి అదే సర్వే నంబర్లో 10 గుంటల భూమిని ఎమ్మెల్యే బావమరిది సుదర్శన్ ఆక్రమించారని అన్నారు, ఇట్టి భూమిని ఎలాంటి



విక్రయాలు, రిజిస్ట్రేషన్లు జరపకుండానే కబ్జాలకు పాల్పడడం దారుణమని అన్నారు. దళితుల భూముల దురాక్రమణకు పాల్పడితే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిధిలోకి వస్తుందని రాజేశ్వర్ రెడ్డి దాని వెనుక ఉన్న వ్యక్తులపై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ భూకబ్జాలపై ప్రభుత్వం విచారణ జరపాలని, కారకులైన వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. మంద కృష్ణ పోరాటానికి అండగా నిలబడతామని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా నాయకులు అంబర కొండ అనిల్ కుమార్, తదితరులు ఉన్నారు.

## పీజీ వైద్య కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి ఈనెల 6 వరకు వెబ్ ఆప్షన్లు

**హన్మకొండ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** పీజీ వైద్య తొలి విడత ప్రవేశాలకు వరంగల్ లోని కాళోజి హెల్త్ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి ఈనెల 6వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని తెలిపింది. కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలతో పాటు, నిమ్స్ మెడికల్ కళాశాలలోని కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. తుది మెరిట్ జాబితాలోని అర్హులైన విద్యార్థులు 4వ తేదీ ఉదయం 11:00గంటల నుండి 6వ తేదీ ఉదయం 11:00 గంటల వరకు ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని యూనివర్సిటీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలలతో పాటు, నిమ్స్ మెడికల్ కళాశాలలోని కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. తుది మెరిట్ జాబితాలోని అర్హులైన విద్యార్థులు 4వ తేదీ ఉదయం 11:00 గంటల నుండి 6వ తేదీ ఉదయం 11:00 గంటల వరకు



ప్రాధాన్యత క్రమంలో వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవాలని యూనివర్సిటీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

## కెసిఆర్ పాలనకు చరమగీతం పాడుదాం

- మహాజనుల రాజ్యాన్ని నిర్మిద్దాం
- ఎం.ఎస్.పి. జిల్లా ఇంచార్జ్ ఇనుముల నరసయ్య మాదిగ

**జనగామ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** మహాజన సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలో ఎంఎస్పీ మండల ఇన్చార్జి చాడ ఏలియా మాదిగ అధ్యక్షతన మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి ఇనుముల నరసయ్య మాదిగ మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కలుపుకొని ప్రతి గ్రామాల్లో గ్రామ కమిటీలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. దొరల గడిలను కూల్చివేసి మహాజనుల రాజ్యాన్ని స్థాపించాలని ప్రజా వ్యతిరేక నిరంకుశ రాచరిక విధానాలకు వ్యతిరేకంగా కేసిఆర్ ప్రభుత్వం పై రాజకీయంగానే పోరాటాన్ని ఉధృతం చేయాలని అందుకు మహాజనులందరూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక న్యాయ సాధనకు ఉద్యమించాలని అన్నారు. అందుకోసం ప్రతీ కార్యకర్త శ్రమించాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా అనేక పోరాటాలు చేసి సమాజానికి అనేక సంక్షేమ పథకాలు ద్వారా ఫలితాలు సాధించిన విజయాలే అందుకు నిదర్శనమని ఆయన అన్నారు. మహాజన సోషలిస్టు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, ఎం.ఎస్.పి జిల్లా కో ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ,ఎం.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి సందేన రవీందర్ మాదిగ,



నియోజకవర్గ కో ఇంచార్జ్ మంద శ్రీను మాదిగ, జిల్లా నాయకులు నీరటి రవి మాదిగ, ఎమ్మెస్పి జిల్లా నాయకులు గాదె రాములు, విహెచ్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ చక్రపాణి, ఎం.ఎస్.పి మండల కో ఇన్చార్జి గోవిందు ఇస్సాకు మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి గాదె శ్రీధర్ మాదిగ, మండల నాయకులు గుర్రం అశోక్ మాదిగ, గుర్రం నవీన్ మాదిగ, కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గోవిందు సంపత్ మాదిగ, రామపురం గ్రామ శాఖ అధ్యక్షులు మేడే యాకస్వామి మాదిగ, వీహెచ్పీఎస్ మండల నాయకులు భాస్కుల ఉప్పలయ్య, కత్తుల జంపయ్య యాదవ్, మారపల్లి సోమయ్య, గుండె యాకయ్య, కత్తుల యాదగిరి, సాట్ల రాములు, కొత్తకొండ సూరయ్య పాల్గొన్నారు.

## రైతు జన బాంధవుడు రత్నాకర్ రావు

- జువ్వాడికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాళులు

**ధర్మపురి అక్టోబర్ 04 (ప్రజామంటలు):** సుదీర్ఘ రాజకీయ జీవితంలో దివంగత జువ్వాడి రత్నాకర్ రావు అనుక్షణం రైతుల సంక్షేమం కోసమే పాటు పడ్డారని, ఆ రైతు బాంధవుని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని ఆదర్శంగా తీసుకోవాలని ఒకనాటి వైఎస్సార్ నేతృత్వంలోని జువ్వాడి మంత్రివర్గ సహచరులు, ప్రస్తుత ఎమ్మెల్సీ తాడిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ధర్మపురి క్షేత్రంలో మంగళ వారం మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో నిర్వహించిన మాజీమంత్రి రత్నాకర్ రావు 95వ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రత్నాకర్ రావు అనగానే వ్యవసాయం, రైతులు, రైతు కార్మికులే నని, ఆయన నిరంతరం రైతుల అభివృద్ధి గురించే ఆలోచించే వారన్నారు. రైతుల పట్ల మిల్లర్ల దోపిడీ గురించి చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడు వారి దృష్టికి తీసుకెళ్తే రత్నాకర్ రావును తననూ అక్రమంగా అరెస్టు చేయించిన సంఘటనను గుర్తు చేసుకున్నారు. మాజీ జెడ్పీ ఛైర్మన్, ప్రస్తుత జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రత్నాకర్ రావు తనయులు లో నియోజక వర్గ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, డీసీసీ సభ్యులు, ధర్మపురి మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు సంగన భట్ల దినేశ్, వెల్గటూర్ మండల అధ్యక్షుడు, డీసీసీ సభ్యులు శైలేంద్ర రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సుధాకర్, సీనియర్ నేత కస్తూరి శ్రీనివాస్, నాయకులు వేముల రాజేష్, సుముఖ్, రఫీ, శ్రీనివాస్, తదితరులు పాల్గొని, రత్నాకర్ రావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## మహిషాసుర మర్ధిని అవతారంలో బాలాజీ నగర్ ఎల్లమ్మ తల్లి

**జనగామ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ రేణుక ఎల్లమ్మ తల్లి దసరా నవరాత్రులు పురస్కరించుకొని



మహిషాసురమర్ధిని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. అమ్మవారి నవ అవతారాల్లో మహిషాసురమర్ధిని మహెూగ్రరూపం అని, మహిషాసురుని సంహరించిన అశ్వయుజ శుద్ధ నవమి నాడు మహర్ణమి అనియు, సింహ వాహనాన్ని అధిష్టించి ఆయుధాలను ధరించిన చండి సకల దేవతల అంశంతో మహాశక్తి స్వరూపంగా దర్శనమిస్తుందని, ఆ తల్లిని పూజిస్తే సకల దేవతల అనుగ్రహం కలుగుతుందని మహిషాసుర మర్ధిని ఆరాధన వల్ల భయాలన్నీ తొలగిపోతాయని భక్తుల నమ్మకం. సర్వ కార్యాల్లో విజయం సిద్ధిస్తుందని నమ్మకం. అనంతరం మహిళలు పారాయణం చేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ పూజారులు మాదాసు రాజేష్ భార్గవ, లలితా భార్గవ మెరుగు సరోజన లగిశెట్టి పద్మావతి, దూడల రమేష్, శోభ దంపతులు, మోటె రేణుక,దోసపాటి శ్రీలక్ష్మి, కన్న సత్తెమ్మ, బొడ్డు లక్ష్మి, మాదారపు కల్పన, గొరిగె సత్తెమ్మ, సంబోజు జ్యోతి, రంగు వీణ, ఆలేటి పద్మ, పబ్బా ఇందూజా నిరోషా, వేమల్ల విమల పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న అందమైన బతుకమ్మలు

### హెూరెత్తించిన దాండియా నృత్యాలు

**సికింద్రాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** లోయర్ ట్యాంక్బండ్ లోని జల్ వాయు టవర్ లో బతుకమ్మ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. సంప్రదాయ





దుస్తులు ధరించిన మహిళలు రంగు, రంగు పూలతో బతుకమ్మలను తయారుచేసి, మద్యలో బొడ్డెమ్మ పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడారు. డీజే సౌండ్ తో బతుకమ్మ పాటలను హెూరెత్తించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా అంతా బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం దసరా దుర్గామాత నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని మహిళలు దాండియా ఆడుతూ, నృత్యాలు చేశారు. కార్యక్రమంలో జల్ వాయు రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పద్మావతి, మెంబర్స్ భవ్య, సుధాదేవి నాయుడు, నిషా, కవిత, నిషిత, జాగృతి, అనిత పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక సేవతోనే ఉన్నత స్థానం

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**సికింద్రాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** ఆధ్యాత్మిక సేవ వ్యక్తులను ఉన్నత స్థానం లో నిలుపుతుందని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. గాంధీ ఆసుపత్రి ఎదురుగా ఉన్న శ్రీ జ్ఞానసరస్వతీ ఆలయాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. శ్రీ శృంగేరి జ్ఞాన సరస్వతీ దేవాలయం లోని అమ్మవారి మందిరానికి వెండి తాపడంను నందూరి వెంకట రఘు అనే భక్తుడు విరాళంగా చేయించగా, బండారు దత్తాత్రేయ లాంఛనంగా వెండి మందిరంను ప్రారంభించి



మాట్లాడారు. కళా జనార్ధన ముర్తి ధర్మాధికారిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దేవాలయం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు ఎందరో దాతలు సహకరిస్తున్నారని ప్రశంసించారు. జంట నగరాలలో జ్ఞాన సరస్వతి దేవాలయం మరింత ప్రాముఖ్యత పొందుతుందని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ధర్మాధికారి కళా జనార్ధన ముర్తి మాట్లాడుతూ.. ఆర్థికంగా అమ్మవారి మందిర వెండి తాపడానికి సహకరించిన వెంకట రఘుకు కృతజ్ఞతలు తెలిపారు. దాతల సహకారం తో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని ఆయన తెలిపారు. వెంకట రఘు దంపతులను దత్తాత్రేయ సత్కరించారు. కార్యక్రమంలో సిటీ ఎల్పీజీ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డా. అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ నియామక పత్రాలు ఐడీ కార్డుల నిరుద్యోగులకు డూప్ ఎన్ఐఏ అధికారి కుచ్చుటోపీ

**కరీంనగర్/ నల్గొండ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యో గులకు కుచ్చుటోపీ పెట్టాడో నకిలీ అధికారి. ఇటీవల ఎన్ఐఏ అధికారులమంటూ బొమ్మ పిస్టల్తో హల్చల్ చేసిన ముగ్గురు పోలీసుల అదుపులో ఉన్న విషయం తెలిసిందే. వారిని పోలీసులు విచారించగా.. ఆసక్తికర అంశాలు బయటపడుతున్నాయి. నల్గొండ జిల్లా సూర్యాపేటకు చెందిన ఓ యువకుడు నేషనల్ బాక్సర్. సులభంగా డబ్బులు సంపాదించాలని ప్రణాళిక వేసుకున్నాడు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ)లో ఉన్నతాధికారిగా పనిచేస్తున్నట్లు నిరుద్యోగులను నమ్మించాడు. కరీంనగర్ లో ఓ ఇళ్లు అద్దెకు తీసుకున్నాడు. ఫేక్ ఐడీ కార్డులు, యూనిఫాం తయారు చేయించాడు. నిరు ద్యోగులను టార్గెట్ చేసి ఉద్యోగం పేరిట భారీగా డబ్బు వసూలు చేశాడు. అందులోం చే వారికి నెల నెలా వేతనం చెల్లించాడు. కరీంనగర్లో ఉగ్రవాద సంస్థలు ఉన్నట్లు, వారిని పట్టుకోవడానికి వచ్చినట్లు నిరుద్యోగులను నమ్మించాడు. శిక్షణ పేరిట వారిని రెండు మూడు సార్లు కరీంనగర్ రైల్వేస్టేషన్లో తనిఖీలకు కూడా పంపించినట్లు తెలిసింది. దీంతో నిరుద్యోగులు ఇదంతా వాస్తవంగానే భావించినట్లుగా నిందితులు పోలీసులు విచారణలో తెలిపినట్లు సమాచారం.

# దేవరగట్టు కర్రల సమరానికి రంగం సిద్ధం

**భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు**

**బన్నీ ఉత్సవాలపై ఎస్పీ..అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

**కర్నూలు,అక్టోబరు 4 (ప్రజామంటలు):** దేవరగట్టు.. మరోసారి కర్రల సమరం బన్నీ ఉత్సవాలకు సిద్ధమైంది. అనాదిగా వస్తున్న ఆచారాన్ని కొనసాగించేందుకు.. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. బన్నీ ఉత్సవాలపై జిల్లా కలెక్టర్, ఎస్పీ.. అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.కర్నూలు జిల్లా దేవరగట్టులో దసరా పండుగ రోజున జరిగే బన్నీ



ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ గా వస్తోంది. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవరగట్టు మాల మల్లేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే దసరా ఉత్సవాలకు ఎంతో ప్రత్యేకత ఉంది. పండుగ రోజు ఇక్కడ జరిగే కర్రల ఉత్సవం తిలకించేందుకు జిల్లా నలుమూలల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివస్తారు. పండుగరోజు ఊరేగింపుగా బయలుదేరిన తమ ఇలవేల్పు మాల మల్లేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను తమ గ్రామానికి తీసుకెళ్లేందుకు రెండు జట్ల ఊళ్ల ప్రజలు పోటీ పడతారు. అనాదిగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కొనసాగించేందుకు మూడు గ్రామాల ప్రజలు ఒకవైపు.. ఉత్సవాలను అడ్డుకునేందుకు 9 గ్రామాల ప్రజలు మరోవైపు ఉంటూ.. ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. ఉత్సవాలకు సంబంధించి జిల్లా కలెక్టర్, ఎస్పీ అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉత్సవాల రోజున వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఉత్సవాల ప్రాధాన్యం : దేవరగట్టులో కొలువైన మాల మల్లేశ్వర స్వామి ఆలయంలో పూర్వం మనీ మల్లాసుర అనే రాక్షసులు.. మునులు చేసే తపస్సు, యజ్ఞయాగాలకు విఘాతం కలిగించే వారు. అప్పుడు ఆ మునులు స్వామివారిని వేడుకొనగా.. ఆయన ప్రత్యక్షమై ఆ రాక్షసులను సంహరించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారని ప్రాశస్త్యం. ఆ సమయంలో మని మల్లాసుర అనే రాక్షసులు స్వామివారి నుంచి ఒక వరం కోరారని.. ఏటా విజయదశమి బన్నీ జరిగే రోజున ఒక నరబలి కావాలని కోరగా అందుకు స్వామి వారు గురవయ్యని స్వామి ఏట ఒక పిడికెడు రక్తం దానం చేస్తారని చెప్పడంతో రాక్షసులు అంగీకరిస్తారనేది నమ్మకం.

# ఘనంగా రత్నాకర్ రావు జయంతి వేడుకలు

**ధర్మపురి అక్టోబర్ 4 (ప్రజా మంటలు)** బీ రైతు జన బాంధవుడు, సుదీర్ఘ రాజకీయ అనుభవ శాలి, కరీంనగర్ కాంగ్రెస్ వయో వృద్ధులుగా సుపరిచితులు అయిన దివంగత జువ్వాడి రత్నాకర్ రావు 95వ జయంతి వేడుకలను మంగళ వారం తెరాస ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ సొంత ఖర్చులతో స్వయంగా తయారు చేయించి నెల కొల్పిన, ధర్మపురి క్షేత్రంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కాంస్య విగ్రహాన్నిపూలమాలతో అలంకరింకారు. ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి



సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, రైతు కమిటీ మండల పట్టణ అధ్యక్షులు భీమయ్య, మల్లేశం, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మెన్ అక్కినపెల్లి రాజేందర్, పట్టణ తెరాస అధ్యక్షుడు ఆకుల రాజేశ్, అలీమ్, షబ్బీర్, యూనస్, ఎల్లా గౌడ్, నర్సయ్య, లక్ష్మణ్, బాలరాజు, వేణు, గంగాధర్, సాయిని శ్రీనివాస్, సంగి రాజ శేఖర్, తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. రత్నాకర్ రావు ప్రజా సేవలను కొనియాడారు.



జగిత్యాల పట్టణ మేదరి సంగం ఆధ్వర్యంలో జరగనున్న మంగళవారం నాటి సప్త శత చండీ యాగానికి ఏర్పాటుచేసిన హవన కుండలి




సిద్దిపేట జిల్లాలోని మరిపెడ లోని దుర్గామాత ఆలయంలో మాజీ మంత్రి, రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ రాజేశాం గౌడ్ దంపతులు, మహార్నవమి సందర్భంగా ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, ప్రధాన అర్చకులు హరినాథ్ శర్మ శాలువతోసత్కరించి ఆశీర్వచనాలు అందించారు.

# మహిషాసురమర్ధనిగా దుర్గమ్మ దర్శనం

- భారీగాతరలి వచ్చి దర్శించుకున్న భక్తులు
- అమ్మవారికి టిటిడి తరపున పట్టు వస్త్రాల సమర్పణ
- దుర్గమ్మ దర్శానికి పెరిగిన భవానీల తాకిడి

**విజయవాడ,అక్టోబరు 4 (ప్రజామంటలు):** ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి అంకానికి చేరుకున్నాయి. రేపు మధ్యాహ్నం పూర్ణాహుతి, సాయంత్రం పవిత్ర కృష్ణానదిలో



తెప్పోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. దసరా ఉత్సవాల్లో తొమ్మిదో రోజు మహర్నవమిని పురస్కరించు కుని దుర్గమ్మ మహిషాసురమర్థినిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు, సుమంగళ ద్రవ్యాలు సమర్పించారు.జయజయహే మహిషాసురమర్థిని రమ్యకపర్ధిని శైలసూతే' అంటూ భక్తులు బెజవాడ కనకదుర్గమ్మను ప్రార్థిస్తున్నారు. ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజున మహిషాసురమర్థినిదేవిగా.. అష్టభుజాలతో సింహవాహిని యై.. దుష్టుడైన మహిషాసురుడిని సంహరించిన రూపంలో అమ్మవారు దర్శనమిచ్చారు. లోకకంటకుడైన మహిషాసురిడిని సంహారం చేసిన మహోగ్రరూపం ఇది. సకల దేవతల శక్తులన్నీ ఈమెలో మూర్తీభవించి ఉంటాయనేది భక్తుల నమ్మకం. ఈ రూపంలో అమ్మవారిని దర్శించడం వల్ల సకలపాపాలు హరిస్తాయని భక్తుల విశ్వాసం. సాత్విక భావం ఉదయించి – సర్వదోషాలు పటాపంచలు అవుతాయని.. ధైర్యం, స్థైర్యం, విజయాలు చేకూరుతాయనే భావనతో భక్తులు భగవతిని భక్తితో కొలుస్తున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి అమ్మవారిని భక్తులు దర్శించుకుంటున్నారు. సాధారణ రోజుల్లో కంటే భక్తుల రద్దీ కొంత తక్కువగా ఉన్నా– భవానీల తాకిడి పెరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఛైర్మన్ వైవీసుబ్బారెడ్డి దంపతులు, తితిదే పండితులు దుర్గమ్మకు పట్టువస్త్రాలు, ఇతర ద్రవ్యాలను సమర్పించారు. ఆలయ ఈవో భ్రమరాంబ, వైదిక కమిటీ సభ్యులు.. దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరపున స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం, పూజ, పండితులతో వేద ఆశీర్వచనం చేయించారు. దసరా ఉత్సవాలు ప్రశాంతంగా సాగేందుకు దేవస్థాన యంత్రాంగం, అధికారులు మంచి ఏర్పాట్లు చేశారని తితిదే ఛైర్మన్ ప్రశంసించారు. దుర్గామల్లేశ్వరస్వామి సన్నిధికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కుమ్మరిపాలెంలోని రెండు ఎకరాల తితిదే స్థలంలో



భక్తులకు వసతి సౌకర్యం నిర్మించేందుకు వచ్చే బోర్డు సమావేశంలో ఓ నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. ఇంద్రకీలాద్రి క్షేత్రపాలకునిగా ఉన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని దాతల సహాయంతో అభివృద్ధి చేస్తామని చెప్పారు. దసరా నవరాత్రుల ముగింపు ఉత్సవాల్లో భాగంగా.. విజయదశమి రోజు సాయంత్రం ఆరు గంటలకు పవిత్ర కృష్ణానదిలో తెప్పోత్సవం జరగనుంది. కృష్ణానదిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడం.. ప్రస్తుతం లక్ష క్యూసెక్కులకు మించి వరద నీరు ప్రకాశం బ్యారేజీకి వచ్చి చేరుతుండడంతో జలవిహారానికి అనుమతి నిరాకరించింది. 20 వేల క్యూసెక్కుల లోపు ఉంటే తప్ప తాము నదిలో ఉత్సవ మూర్తులతో జలవిహారానికి అనుమతించలేమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావుకు నివేదిక అందజేశారు. దుర్గాఘాట్ వద్ద నిలిపి ఉంచిన హంసవాహనంపై ఒడ్డునే ఉత్సవ మూర్తులకు పూజలు నిర్వహించేందుకు సమ్మతించారు. ఇందుకు అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మహర్నవమి రోజున అమ్మవారిని దర్శించుకునేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బందితోపాటు, వివిధ శాఖ ఉన్నతాధికారులు తరలివచ్చారు. మాజీ మంత్రి కొడాలి నాని, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తదితరులు కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

జగిత్యాల పట్టణంలోని పురాణిపేట లో రాజ్ పుత్ (బొందిలి) సంఘము ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ప్రవీణ్. ఆమె తో పాటు విద్య ఠాకూర్, మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు..



# రాష్ట్ర అభివృద్ధి కోసమే మూడురాజధానులు

**ప్రజలంతా వెళ్లి గుళ్లల్లో పూజలు చేయండి**

**ఎడ్ల బండి లాగుడు పోటీలను ప్రారంభించిన రోజా**

**ఏలూరు,అక్టోబరు 4 (ప్రజామంటలు):** రాష్ట్ర అభివృద్ధి కోసమే సీఎం జగన్.. పరిపాలన వికేంద్రీకరణ నిర్ణయం తీసుకున్నారని మంత్రి ఆర్కే రోజా చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో జాతీయస్థాయి ఒంగోలు ఎద్దుల బండలాగుడు పోటీలను మరో మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి ఆమె ప్రారంభించారు.





ఐదురోజులపాటు ఈ పోటీలు జరుగనున్నాయి. అనంతరం సరదాగా ఎడ్లబండిని తోలారు. విజయదశమి రోజున 3 రాజధానులకు మద్దతుగా ప్రజలందరూ దేవాలయాలకు వెళ్లి పూజలు చేయాలని.. మంత్రి రోజా పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే సీఎం జగన్.. పరిపాలన వికేంద్రీకరణ నిర్ణయం తీసుకున్నారని పశ్చిమగోదావరి జిల్లా తణుకులో రోజా చెప్పారు. అలాంటి ప్రభుత్వానికి ప్రజలు మద్దతివ్వాలని కోరారు. చంద్రబాబునాయుడు తన బినామీల కోసం నకిలీ పోరాటం చేస్తున్నారని.. ఆయనను ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే ఎడ్ల బండలాగుడు పోటీలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. తన నియోజకవర్గ కేంద్రం నగరిలోనూ ఇటువంటి పోటీలు కారుమూరి వెంకట నాగేశ్వరరావు దగ్గరుండి జరిపిస్తానని చెప్పడం ఆనందంగా ఉందని అన్నారు. తణుకు నియోజకవర్గంలో కొత్తగా మంజూరైన పింఛన్లను పంపిణీ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో జాతీయస్థాయి ఒంగోలు ఎద్దుల బండలాగుడు ఐదో రోజు పోటీలను మరో మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం సరదాగా ఎడ్ల బండిని తోలారు.



జగిత్యాలలో జాతీయ వన్య ప్రాణి వారోత్సవాల సందర్భంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో సిబ్బంది బైక్ ర్యాలీ ని డీఎఫ్ వో వేంకటేశ్వర రావు ప్రారంభించారు. పట్టణం లోని ప్రధాన రహదారుల గుండా ఈ బైక్ ర్యాలీ నిర్వహించారు..

# ఉత్తర కొరియా కవ్వింపు చర్యలు

**మరోమారు బాలిస్టిక్ క్షిపణిన పరీక్ష**

**ధృవీకరించిన జపాన్‌కోస్ట్ గార్డ్**

**సియోల్,అక్టోబరు 4 (ప్రజామంటలు):** ఉత్తర కొరియా మరోసారి కవ్వింపు చర్యలకు దిగింది. ఆ దేశం మరోసారి బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిందని మంగళవారం దక్షిణ కొరియా సైన్యం తెలిపింది. ఉత్తర కొరియా తూర్పు వైపున జపాన్ గగనతలం మీదుగా గుర్తు తెలియని బాలిస్టిక్ క్షిపణిని పరీక్షించిందని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఒక ప్రకటనలో తెలిపారు. అయితే, జపాన్ కోస్ట్‌గార్డ్ సైతం ఉత్తర కొరియా బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం చేపట్టినట్లు ధ్రువీకరించింది. ఈ క్రమంలో అప్రమత్తంగా ఉండాలంటూ హెచ్చరించింది. సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకోవాలని ప్రజలకు సూచించింది. ఉత్తర కొరియా మిస్సైల్ ప్రయోగంపై జపాన్ ప్రధాని కిషిదా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. అణ్వాయుధాలు కలిగి ఉన్న ఉత్తర కొరియా ఈ ఏడాది రికార్డు స్థాయిలో పరీక్షలు నిర్వహించింది. గతవారం నాలుగుసార్లు స్వల్ప శ్రేణి బాలిస్టిక్ మిస్సైల్‌ను పరీక్షించింది. దక్షిణ కొరియా, అమెరికా, జపాన్‌తో కలిసి సంయుక్త సైనిక విన్యాసాలు నిర్వహించడంతోపాటు ఆ దేశంలో అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ పర్యటించడంతో ఆగ్రహానికి గురైన ఉత్తర కొరియా వరుసగా క్షిపణులను పరీక్షిస్తున్నది. అయితే, ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ మరో అను పరీక్షకు సిద్ధమవుతున్నారని దక్షిణ కొరియా, అమెరికా వర్గాలు గత కొద్ది నెలలుగా హెచ్చరిస్తున్నాయి. అక్టోబర్ 16న జరుగబోయే చైనా పార్టీ కాంగ్రెస్ తర్వాత జరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు.

# జాతిపితకు తెరాస పాలాభిషేకం

**జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజా మంటలు) :** జాతిపిత మహాత్మా గాంధీని అసురుడిగా చిత్రీకరించి కోల్ కత్తా పట్టణంలో అఖిల భారత హిందూ మహాసభ జరిగిన సందర్భంగా అఖిల భారత హిందూ మహాసభ వైఖరిని



నిరసిస్తూ జగిత్యాల పట్టణములో టిఆర్ఎస్ పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పాలాభిషేకం చేశారు., అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని అవమానపరిచే విధంగా అసురుడిగా దుర్గామాత ఆలయం వద్ద వారి చిత్రపటాన్ని పెట్టడం దేశ ప్రజలను అవమానించడమే నని మతతత్వ వాదాన్ని రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడపాలని ఉద్దేశంతోనే ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నారని దేశ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. అహింసతో స్వాతంత్ర్యాన్ని సాధించిన గాంధీజీని వారి జయంతి నాడు అవమానపరచడం చాలా దారుణమని ఇలాంటి వాటిని ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్, నాయకులు బొలుసాని శ్రీనివాస్, గంప వేణు,రాజేందర్,రాగి వెంకటేశం,రాగి వెంకటేష్వర్లు, బట్టు ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.










## తాటలవాయిలో అలయ నిర్మాణానికి బిజేపి నాయకుని సహాయం

**రాయికల్ అక్టోబర్ 04 (ప్రజా మంటలు) :** ఆలయ నిర్మాణంకు 50 బస్తాల సిమెంట్ అందజేసిన జిల్లా బిజేపి సీనియర్ నాయకులు చిలకమర్రి మదన్ మోహన్ తన సొంత గ్రామమైన రాయికల్ మం.



తాట్లవాయి లో నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయ నిర్మాణం కోసం గ్రామస్తులు మదన్ మోహన్ ను సంప్రదించగా వెంటనే 50 బస్తాల సిమెంటు తాట్లవాయి గ్రామానికి పంపించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు, ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణం పూర్తయ్యే వరకు తన పూర్తి సహకారం ఉంటుందని మదన్ మోహన్ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## నవ దుర్గా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ లు ఎల్ .రమణ, టి. జీవన్ రెడ్డి

**జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజా మంటలు) :** పట్టణంలోని శ్రీ భక్త




మార్కండేయ దేవాలయంలో గాయత్రీ మాత, నవదుర్గా సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని కుటుంబ సమేతంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టి జీవన్ రెడ్డి , టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ ఎల్. రమణ లు అమ్మవారిని దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత అమ్మవారికి ఎమ్మెల్సీలు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీర్వాదాలు అందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. నవదుర్గా ఆలయ నిర్మాణానికి తాను తన వంతు సహకారం చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం సేవా సమితి సభ్యులు సన్మానించి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈకార్యక్రమంలో సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యా నిధికి 50 వేల విరాళం

**జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజా మంటలు) :** జగిత్యాల వెలమ సంక్షేమ మండలి విద్యానిధికి మల్యాల మం. ముత్యంపేట వాస్తవ్యులు కీ.శే.



ఎన్నమనేని పద్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు ఎన్నమనేని వంశీ, కుమార్తె తక్కల్లపెల్లి హరిత-అరవింద్ రావు మరియు కీ శే పద్మ గారి భర్త ఎన్నమనేని రాజేశ్వరరావు లు రు.50 వేల రూపాయలు విరాళం , వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి యాచమనేని వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనందరావు లకు అందజేశారు., ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొంకురి గంగారావు, సంఘటిత కార్యదర్శి నీలగిరి రాజేందర్ రావు, కార్యవర్గ సభ్యులు గోపాడి సురేందర్ రావు, సందెల మల్లాల్ రావు వక్రాల కిరణ్ రావు, ఐల్నేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## దసరా గద్దెను పరిశీలించిన బోగ శ్రావణి ప్రవీణ్

**జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజా మంటలు) :** జంబి గద్దె వద్ద రేపు జరిగే దసరా పండుగ ఏర్పాట్లను మునిసిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భముగా జంబిగద్దెకు వచ్చే భక్తులు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా



పారిశుద్ధ్య పనులు చేపట్టుటకు సంబందిత సానిటరీ ఇన్స్ పెక్టర్ కు మరియు భద్రత దృష్ట్యా టౌన్ సి. ఐ. కిషోర్ ల కు పలు సూచనలు చేశారు.వీరి వెంట మునిసిపల్ వైస్ చైర్ మెన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ జి. గంగాధర్, సర్కిల్ ఇన్స్ పెక్టర్ కిషోర్, కౌన్సిలర్లు ముస్కు నారాయణ రెడ్డి, క్యాదాసు నవీన్, కోరే గంగమల్లు, టి.ఆర్.ఎస్. నాయకులు బోగ ప్రవీణ్, మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ జె. రాజేశ్వర్, మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. అనిల్, సానిటరీ ఇన్స్ పెక్టర్ సి.హెచ్. బాల ఎల్లం, వర్క్ ఇన్స్పెక్టర్ యాదగిరి ఉన్నారు.

# ఆదిపురుష్ పాత్రల తీరుపై విమర్శలు

### రావణాసురుడి పాత్ర ఉగ్రవాదిగా ఉందంటూ మండిపాటు

ఆదిపురుష్ సినిమాలో రావణాసురుడి పాత్రను చూపిస్తున్న తీరుపై దేశవ్యాప్తంగా దుమారం రేపుతోంది. రావణపాత్ర పాక్ ఉగ్రవాదిలా ఉందన్న వ్యాఖ్యలు వస్తున్నాయి. శివభక్తుడిగా ఉండే రావణుడు ఇలా ఉగ్రవాది రూపంతో ఏంటన్న విమర్శ దుమారం రేపుతున్నాయి.





దేశవ్యాప్తంగా ఎంతోమది సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం 'ఆదిపురుష్' భారీ బ్జడెట్తో తెరకెక్కిన ఈ చిత్రానికి ఓం రౌత్ దర్శకుడు. రాముడిగా ప్రభాస్ , సీతగా కృతి సనన్, రావణుడిగా సైఫ్ అలీఖాన్ నటించారు. షూటింగ్ ఎప్పుడో పూర్తి చేసుకున్న ఈ చిత్ర టీజర్ని గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న విడుదల చేసింది చిత్రబృందం. అయోధ్యలోని సరయు నది ఒడ్డున జరిగిన భారీ స్థాయిలో ఓ ఈవెంట్ని ఏర్పాటు చేసి మరి టీజర్ని విడుదల చేశారు. ఈ టీజర్ విడుదలైన కొద్ది గంటల్లోనే మిలియన్ల కొద్ది వ్యూస్ సాధించి రికార్డులు క్రియేట్ చేసింది. ఎంతోమంది ప్రభాస్ ఫ్యాన్స్ సూపర్ అంటూ సోషల్ మీడియా వేదికగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదే సమయంలో ఈ టీజర్ నచ్చని మరి కొంతమంది నెటిజన్లు ప్రభాస్ని, ఓం రౌత్ని, మూవీ మేకర్స్పై విమర్శలు గుప్పించారు. ప్రభాస్ లుక్కు దగ్గర నుంచి మూవీలో యానిమేషన్ వరకూ అన్నింటిపైన ట్రోలింగ్ చేశారు. ముఖ్యంగా.. ఇందులో రావణుడిగా సైఫ్ అలీఖాన్ లుక్ మీదైతే విపరీతమైన విమర్శలు చేశారు. ఇందులో.. ఓ నెటిజన్ అయితే బ్రిటీష్ టీవీ షో 'గేమ్ ఆఫ్ థ్రోన్స్' షోతో పోల్చారు. అందులో.. రావణుడు ఓ రాక్షస పక్షి మీద వస్తున్న పిక్ని షేర్ చేసి.. 'ఏంటి రావణుడు కూడా టార్గెరీయన్ హా' అంటూ వెటకారంగా రాసుకొచ్చాడు. ఈ పోస్టుపై పలువురు స్పందిస్తూ.. 'అవును వాళ్లకి చాలా ఏళ్ల ముందు తరం వాడు', 'రావణుడి కళ్లు వైట్వాకర్లా ఉన్నాయి', 'అది వైకింగ్కి టార్గెరీయన్కి పుట్టిన క్రాస్ బ్రీడ్.. లైగర్' అంటూ విచిత్రమైన కామెంట్స్ చేశారు. మరి కొందరైతే 'రావణుడు ఏటి తైమూర్లా ఉన్నాడు', 'రావణుడిని మొగల్గా మార్చేశారు' అంటూ ట్వీట్స్ చేశారు. కొందరైతూ పాక్ ఉగ్రవాదిలాగగా రావంణుడు ఉన్నాడంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. పాత సినిమాలో ఎన్టీఆర్ పాత్రను, సైఫ్ పాత్రను చూపుతూ విమర్శలు చేస్తున్నారు. ఇలా పాత్రలను అపహాస్యం చేస్తే ఊరుకునేది లేదని ఓం రౌత్ను ఉద్దేశించి వ్యాఖ్యానిస్తున్నారు.

### ఆదిపురుష్ పాత్రలపై మధ్యప్రదేశ్

## హోంమినిస్టర్ ఆగ్రహం

### త్వరలోనే ఓం రౌత్కు లేఖరాస్తానని వెల్లడి

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ రాముడిగా నటిస్తున్న తాజా చిత్రం ఆదిపురుష్పై రోజురోజుకీ వివాదాలు ఎక్కువవుతున్నాయి. ఈ మూవీకి సంబంధించిన టీజర్ ఇటీవలే విడుదలైంది. దీంతో ఈ చిత్రంలోని కొన్ని పాత్రలపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మధ్యప్రదేశ్ హోం మినిస్టర్ నరోత్తమ్



మిశ్రా ఆదిపురుష్ టీజర్ పై స్పందించారు. ఈ విషయంపై త్వరలో చిత్ర నిర్మాత ఓం రౌత్ కు లేఖ రాస్తానని చెప్పారు. ఈ టీజర్ లో హనుమంతుడి పాత్రను తోలుతో చేసిన కాస్ట్యూమ్స్ ను డిజైన్ చేశారు. దీనిపై అభ్యంతరం తెలియజేస్తూ.. వెంటనే ఈ చిత్రంలోని కొన్ని సన్నివేశాలను తొలగించాలని మంత్రి, నిర్మాతను కోరారు. లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతే కాదు ఆదిపురుష్ సినిమాలో రామాయణాన్ని తప్పుగా ప్రదర్శించారని ఆరోపించారు. రావణుడిని చూపించిన తీరుపైనా ఆయన వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఇటీవలే అయోధ్యలో అత్యంత అట్టహాసంగా ఆదిపురుష్ టీజర్ ను విడుదల చేశారు. రిలీజ్ చేసిన గంటల్లోనే ఈ మూవీ టీజర్ కు విశేష స్పందన వచ్చింది. కేవలం 19 గంటల వ్యవధిలోనే 63మిలియన్ల వ్యూస్, 10 లక్షల లైక్స్ వచ్చాయి. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాదిలో సంక్రాంతి కానుకగా రాబోతుంది. ఆదిపురుష్ సినిమాలో ప్రముఖ స్టార్ సైఫ్ అలీ ఖాన్ రావణుడి పాత్ర పోషిస్తుండగా, హీరోయిన్ కృతి సనన్ సీతగా నటిస్తున్నారు.

### నేను సైలంట్గా ఉండడమే

## పవన్కు మద్దతు

### భవిష్యత్లో పవన్కు ప్రజలు ఏలే అవకాశం ఇస్తారేమో

గాడ్ఫాదర్ ప్రీ రిలీజ్ వేడుకల్లో చిరంజీవి సంచలన వ్యాఖ్యలు నేనొక పక్క, తనొక పక్క ఉండటం కంటే.. నేను పాలిటిక్స్ నుంచి ఎగ్జిటై.. సైలెంట్గా ఉండటమే తమ్ముడికి హెల్ప్ అవుతుందని భావిస్తున్నాను.. అని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. అక్టోబర్ 5వ తేదీన దసరనాడు పురస్కరించుకుని ఆయన నటించిన 'గాడ్ఫాదర్' చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోన్న సందర్భంగా



మంగళవారం హైదరాబాద్లో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిత్రయూనిట్ మొత్తం హాజరైంది. ఈ కార్యక్రమంలో.. తమ్ముడు పవన్ కల్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ కి మీ మద్దతు ఉంటున్నట్లుగా గతంలో ప్రకటించారు.. ఇప్పటికీ ఆ మాటపైనా ఉన్నారా? అని మీడియా అడిగిన ప్రశ్నలకు చిరంజీవి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ' 'నేను పాలిటిక్స్ నుంచి ఎగ్జిటై.. సైలెంట్గా ఉండటమే.. మా తమ్ముడికి హెల్ప్ అవుతుందని అనుకుంటున్నాను..' ఇలా అని ఉంటానేమో తెలియదు నాకు. నా మద్దతు నా తమ్ముడికి అని స్ట్రాంగ్గా అని నేనెక్కడా మాట్లాడలేదు. భవిష్యత్లో చేస్తానేమో తెలియదు.. అతను నా తమ్ముడు. నా తమ్ముడులోని నిబద్ధత, నిజాయితీ చిన్నప్పటి నుంచి నాకు తెలుసు. ఎక్కడా పొల్యూట్ కాలేదు.. అంతటి నిబద్ధత ఉన్న నాయకులు మనకు రావాలి. వాడు ఏ పక్షాన ఉంటాడు.. ఎటుంటాడు, ఎలా ఉంటాడనేది.. భవిష్యత్లో ప్రజలు నిర్ణయిస్తారు. అలాంటి వాడు రావాలనే నా ఆకాంక్ష. దానికి ఖచ్చితంగా నా మద్దతు ఉంటుంది. నేనొక పక్కన, తనొక పక్కన ఉండటం కంటే.. నేను విత్ డ్రా చేసుకుని సైలెంట్ అయిపోవడంతో అతను పైపైకి వస్తాడు.. భవిష్యత్లో మంచి నాయకుడు అవుతాడు. ఏమో.. ఏలే అవకాశం ప్రజలు ఇస్తారేమో.. అని నేను భావిస్తాను.. అలాంటి రోజు రావాలనికోరుకుంటున్నాను.. చెప్పుకొచ్చారు.



జగిత్యాల పట్టణంలోని ధరూర్ క్యాంప్ లో శ్రీ కోదండ రామాలయం అవరణలో రాంగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సువర్ణ దుర్గ అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్పర్సన్ డా భోగ శ్రావణి ప్రవీణ్, వారి వెంట స్థానిక కౌన్సిలర్ వొద్ది శ్రీలత రామ్మోహన్,భక్తులు తదితరులు ఉన్నారు..



జగిత్యాల పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు గుర్రం దయాకర్ బియ్యపు గింజపై చెక్కిన ఎమ్మెల్సీ ఎల్ రమణ శిల్పం (చిత్రం) ను వారి నివాసంలో ఆయనకు బహుకరించారు., ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమణ సూక్ష్మ కళాకారుడు దయాకర్ ను అభినందించారు.

## విజయ్తో ముద్దు సీన్ బాగా కలవర పడ్డా

### ఏడ్చిన రోజులు ఉన్నాయి: రష్మిక

దేశవ్యాప్తంగా పాపులారిటీ ఉన్న అతి కొద్దిమంది హీరోయిన్స్లో నటీమణుల్లో రష్మిక మందన్నా ఒకరు. దక్షిణాదిలో టాప్ హీరోయిన్గా ఉన్న ఈ బ్యూటీ అల్లు అర్జున్ 'పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో ఫ్యాన్ ఫాలోయింగ్ని సంపాదించుకుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్తో వరుస బాలీవుడ్ సినిమాలను కమిట్ అయ్యింది. ఈ తార నటించిన



మొదటి బాలీవుడ్ చిత్రం 'గుడ్ బై' చిత్రం త్వరలో విడుదల కానుంది. దీంతో చిత్ర ప్రమోషన్స్లో మూవీ టీం తలమునకలై ఉంది. ఇందులో భాగంగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో విజయ్ దేవరకొండ సినిమా వల్ల ఏడ్చిన ఓ సందర్భం గురించి ఈ భామ తెలియజేసింది. విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' సినిమాలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ నటుల మధ్య మంచి స్నేహం ఏర్పడింది. అయితే.. వీరిద్దరి మధ్య ప్రేమ వ్యవహారం నడుస్తుందని జోరుగా ప్రచారం జరిగింది. ఈ రెండు సినిమాల్లోనూ లిప్ లాక్ సీన్లు ఉంటాయి. ముఖ్యంగా 'డియర్ కామ్రేడ్'లో చేసిన ముద్దు సీన్ కారణంగా విజయ్, రష్మికపై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. పబ్లిసిటీ కోసమే ఆ ముద్దు సీన్ సినిమాలో పెట్టారని.. పాపులారిటీ కోసం ఏదైనా చేస్తారా అంటూ సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ చేశారు. దాంతో చాలా రోజులు పీడ కలలు వచ్చేవని తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో రష్మిక తెలిపింది. 'మొదటి సినిమాలో ముద్దు సీన్పై అంతా ట్రోలింగ్ జరగలేదు. కానీ.. డియర్ కామ్రేడ్ సినిమాలోని ముద్దు సీన్పై విపరీతమైన ట్రోలింగ్ జరిగింది. పబ్లిసిటీ కోసమే చేశారంటూ చాలా మంది విమర్శలు చేశారు. దాంతో చాలా బాధ పడ్డాను. ఆ బాధ కొన్ని నెలల పాటు అలాగే ఉంది. అవి చాలా బాధాకరమైన రోజులు. ఆ సమయంలో నా గురించి నేనే చాలా బాధాకరమైన విషయాలను చదివాను.దాంతో చాలా రోజుల పాటు పీడ కలలు వచ్చేవి. అందులో.. అక్కడ నేను ఒక్కదాన్నే ఉన్నట్లు అనిపించేది. ప్రతి ఒక్కరూ నాకు వెన్నుపోటు పొడుస్తున్నారని అనిపించేది. ఆ కల దాదాపు ప్రతి రోజు వచ్చేది. అది నిజమో, కాదో అర్థమయ్యేది కాదు. అలాంటి పిచ్చి కలలతో నిద్ర లేచి.. బెడ్ మీదనే కూర్చుని ఏడ్చేదాన్ని.. అయితే.. ఈ విషయాల గురించి నా తల్లిదండ్రుల గురించి తెలియకుండా జాగ్రత్త పడ్డాను. ఎందుకంటే.. వారికి ఇలాంటి విషయాలు అంతగా తెలియదు.

## కొత్త కథతో స్వాతిముత్యం చిత్రం

### హీరోగా వస్తున్న బెల్లంకొండగణెలిశ్

ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్తో కలిసి ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సూర్యదేవర నాగవంశీ నిర్మించిన చిత్రం 'స్వాతిముత్యం'. బెల్లంకొండ గణెలిష్ వర్ష బొల్లమ్మ జంటగా నటించిన ఈ చిత్రంతో లక్ష్మణ్ కె. కృష్ణ దర్శకుడిగా పరిచయమవుతున్నారు.

వినోదభరితమైన ఈ కుటుంబ కథా చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మీడియాతో ముచ్చటించిన హీరో గణెలిష్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.నేను ఓ మంచి సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమవ్వాలని ఎదురుచూస్తున్న సమయంలో లక్ష్మణ్ ఈ కథ చెప్పారు. ఈ కథతో వస్తే తెలుగు ప్రేక్షకులు ఖచ్చితంగా ఆదరిస్తారని నమ్మి ఈ కథను సితార వారి దగ్గరకు తీసుకెళ్లగా నాగ వంశీ గారికి కూడా కథ నచ్చింది. ఇది తమ బ్యానర్ లో చేస్తే మంచి సినిమా అవుతుందని భావించిన ఆయన ఎక్కడా రాజీ పడకుండా సినిమాను నిర్మించారు.సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎలాంటి జోనర్ సినిమానైనా ఆదరిస్తారు. కథ బాగుండాలి సినిమా బాగుండాలి అని ఆలోచించాను కానీ ప్రత్యేకంగా ఈ జోనర్ లోనే సినిమా చేయాలని మాత్రం ఎప్పుడూ అనుకోలేదు. ప్రస్తుతం కథలో కొత్తదనం లేకపోతే ప్రేక్షకులు



థియేటర్లకు రావడంలేదు. తర్వాత ఓటీటీలో చూడొచ్చులే అనుకుంటున్నారు. అందుకే నేను కొత్తదనం ఉన్న కథ కోసం వెతుకుతుండగా.. లక్ష్మణ్ వచ్చి ఈ కథ చెప్పారు. ఈ కథలో వైవిధ్యం ఉంది. ఇది ప్రేక్షకులను అలరిస్తుందని నమ్మి ఈ సినిమా చేయడం జరిగింది.సందర్భానుసారం వచ్చే హాస్యమే తప్ప కావాలని ఇరికించినట్లు ఎక్కడా ఉండదు. ఈ సినిమా ప్రారంభం నుంచి చివరి దాకా వినోదాన్ని పంచుతుంది. ప్రేక్షకులు చిరునవ్వుతోనే థియేటర్ల నుంచి బయటకు వస్తారు. కుటుంబమంతా కలిసి చూసేలా ఉంటుంది ఈ చిత్రం.నా మొదటి సినిమాకే రావు రమేష్ గారు నరేష్ గారు వెన్నెల కిషోర్ గారు గోపరాజు గారు సుబ్బరాజు గారు ప్రగతి గారు సురేఖా వాణి గారు ఇలా ఎంతో ప్రతిభ అనుభవమున్న నటీనటులతో పని చేయడం నా అదృష్టం. వారి తో కలిసి పని చేయడం వల్ల నా నటన మెరుగుపడింది. రొమాంటిక్ కామెడీ సినిమాలు చూడటం ఇష్టం. కానీ చేయడం మాత్రం అన్ని రకాల సినిమాలు చేయాలనుంది. నా మొదటి పది సినిమాలు పది విభిన్న జోనర్లు చేయాలి అనుకుంటున్నానని అన్నాడు.'గాడ్ ఫాదర్' 'ది ఘోస్ట్' సినిమాలతోపాటు స్వాతిముత్యం విడుదల కావడం కొంచెం ఆందోళనగానే ఉంది. అదే సమయంలో చిరంజీవి గారు నాగార్జున గారి పక్కన నా పోస్టర్ చూసుకోవచ్చు అనే ఆనందం కూడా ఉంది. దసరా అనేది పెద్ద పండగ. ప్రేక్షకులకు నచ్చేలా ఉంటే ఇలాంటి పండగకు ఎన్ని సినిమాలైనా ఆదరణ పొందుతాయి. మా స్వాతిముత్యం కూడా ప్రేక్షకులను మెప్పిస్తుందని భావిస్తున్నానని అన్నాడు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com